కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 20, జూలై 2025 16 పేజీలు



# బీ కేర్‌ఫుల్ బచ్చా..

- శామిర్పేట్ బిజెపి అడ్డా.. హుజురాబాద్ త్యాగాల గడ్డ..
- చరిత్ర లేకుండా వర్తమానం లేదు.. వర్తమానం లేకుండా భవిష్యత్తు లేదు..
- శుత్రువుతో నేరుగా కొట్లాడుతా.. మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: రాజకీయ జీవితంలో ఎన్నో అవమానాలు, ఎన్నో అటుపోట్లు ఎదుర్కొని స్వార్థపరులు పార్టీనుండి వెళ్లగొటిదే బయటకు వచ్చినవాన్ని.. శత్రువుతో నేరుగా కొట్లాడుతా.. కడుపులో కత్తులు పెట్టుకుని కొట్లాడే నీచ సంస్కృతి నాకు లేదు. ఎవడు సైకో, ఎవడు శాడిస్టో, వాడు ఏ పార్టీ వాడు.. ఎవరి అండతో సోషల్ మీడియలో రెచ్చిపోతున్నాడు. బీకేర్‌ఫుల్ నా కొడక.. తుఫాన్ ముందు ప్రశాంతంగా ఉంటుంది. నానైజం కూడా అదే. పిచ్చి వేషాలు వేస్తే తీత్తి తీసి చేతిలో పెడుతా.. బిజెపి పార్టీకి గెలుపు ఊపిరిపోసే గడ్డ శామిర్పేట్ అడ్డ.. హుజురాబాద్ త్యాగాల గడ్డ అంటూ రాష్ట్ర మాజీ మంత్రి మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ శనివారం హైద్రాబాద్‌లోని తన నివాసంలో హుజురాబాద్ నుండి వంద లాది వాహనాలలో తరలి వెళ్లిన ఈటల శ్రేణులను ఉద్దేశించి నీతిమాలిన నాయకులపై, రాజకీయాలపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసారు.



2 లో..

## ఆరు హామీల అమలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మంత్రి పొన్నం ప్రభాకర్




2వ పేజీలో..

చిగురుమామిడి, ప్రభాత వార్త: సైదాపూర్ మండల కేంద్రంలో విశాల పరపతి సహకార సంఘం హాల్ లో శనివారం రోజున నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు ,స్టీల్ బ్యాంక్, కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ తానజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, అధికారులు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## రవాణా శాఖలో నూతన టెక్నాలజీ
# వాహనాలు ఆపరు తనిఖీలు చేయరు

అతివేగాన్ని వెంటనే గుర్తింపు ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ ఏర్పాటుతో వాహనాల చరిత్ర బట్టబయలు.. రాష్ట్రవ్యాప్తంగా ఏ ఐ కెమెరాలు .. 3 కోట్ల 30 లక్షల ఖర్చుతో ఏర్పాటు




జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రాష్ట్రవ్యాప్తంగా వాహనాలను ఆపకుండానే, తనిఖీలు చేయకుండానే ఆటోమేటిక్!!గా ఫైన్ పడుతుంది.త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఎ ఐ కెమెరాలు ఏర్పాటు చేయడానికి రవాణా శాఖ అధికారులు సిద్ధమయ్యారు.అనేక మంది వాహనదారులు రూల్స్ పాటించకుండా,ఫైన్ కట్టకుండా తప్పించుకు తిరిగే వాహనదారులకు ఇక నుంచి తప్పనిసరిగా ఫైన్ చెల్లించాల్సి ఉంటుంది.

2 లో..

# బచ్చా.. భీ కేర్‌ఫుల్

### శామిర్పేట్ బిజెపి అడ్డా.. హుజురాబాద్ త్యాగాల గడ్డ..

### చరిత్ర లేకుండా వర్తమానం లేదు.. వర్తమానం లేకుండా భవిష్యత్తు లేదు.. శత్రువుతో నేరుగా కొట్లాడుతా.. మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో నాటి బిఆర్ఎస్ పార్టీ నుండి, నేటి బిజెపి పార్టీ వరకు కొత్త, పాత అనే తేడా లేకుండా ఈటల రాజేందర్‌కు అండగా నిలిచిన బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు చాలా కాలంగా బిజెపి పార్టీలో ఉండి ఆ పార్టీలోనే నిరాధారణకు గురవుతూ, అవమానాలు ఎదుర్కొంటూ లోలోపట రగిలిన కుంపటి ఒక్కసారిగా నిప్పులు రాజేసుకుని, అంతర్గతంగా ఉన్న కుమ్ములాటలు ఒక్కసారిగా రచ్చకెక్కాయి. దీనితో హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ గ్రూప్‌గా ఒకవర్గం. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గ్రూప్‌గా మరోకవర్గం వేరు వేరుగా సమావేశాలు నిర్వహించి, రాజకీయాన్ని వేడిపుట్టించాయి. దీనితో బిజెపి ఒకరిద్దరు నేతలు అవమానాలు, అవహేళనలు భరించలేక అంతర్గత విభేదాలతో బిజెపి పార్టీకి రాజీనామా చేసిన సంఘటన జిల్లాలో పెద్ద దుమారాన్నే లేపింది. కొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్న తరుణంలో పరిస్థితులు ఇలాగే ఉంటే. తమ రాజకీయ భవిష్యతు ఏమవుతుందోనన్న బెంగతో హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట మండలాలకు చెందిన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున శామిర్పేటకు తరలివెళ్లడంతో జరుగుతున్న రాజకీయ పరిణామాలతో అక్కడికి వెళ్లిన తన నియోజకవర్గ నేతలను హక్కున చేర్చుకున్న ఈటల తన ఇంటి వద్ద భారీ ప్రెస్‌మీట్ సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో నాయకుల మనోభావాలను తెలుసుకున్న అనంతరం ఈటల రాజేందర్ ఘాటుగా, వేడిగా, వాడిగా మాటల తూటాలను పేల్చాడు. హుజురాబాద్ నియోజకవర్గంలో 20సంవత్సరాలుగా గుండెల్లో పెట్టుకున్న కమలాపూర్, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఏడుసార్లు తనను గెలిపించుకున్నారని, నా జీవితం హుజురాబాద్ ప్రాంత ప్రజలకు ఋణపడి ఉందని ఈటల రాజేందర్ స్పష్టం చేసారు. నేను నాకు అండగా నిలిచిన నేతల పక్షాన, కార్యకర్తల పక్షాన నాకు స్టేట్ ఫైటే తప్ప.. స్ట్రీట్ ఫైట్ రాదని, మీదికి ఒకమాట, లోపల మరోక మాట తనకు రాదన్నారు. సృష్టిలో కాలం చాల గొప్పది. బాజబ్బుగా ప్రజల కోసం మాట్లాడుతా.. బేజాప్త నాకు మాట్లాడడం రాదు అని ఈటల ఆవేశంగా మాట్లాడారు. తాను కరీంనగర్ జిల్లాలో జిల్లా పార్టీ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు, రెండు సార్లు మంత్రిగా ఏడుసార్లు ఎమ్మెల్యేగా తను గెలిచి, ప్రజాసేవ చేసానని, జిల్లాలో తన పాదంపడని గ్రామం అంటూ లేదని ఈటల రాజేందర్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కార్యకర్తల మనోవేదన తనకు అర్థం అయిందని, నన్ను నమ్ముకున్న నా కార్యకర్తలకు రాజకీయంగా అవసరాలు తీర్చలేనంత నిస్సాహాయ స్థితిలో లేనని, నా అనుభవాన్ని వాడుకుంటే పార్టీకి ఉపయోగపడుతుందన్నారు. పదవుల కోసం రాజకీయ చేయడంలేదు. ఏ పార్టీలో పనిచేసిన అంకితభావంతో పనిచేస్తానని, కురుస స్వభావాలు ఉన్న కొందర్ని చూసి, నవ్వలో.. ఏడ్వలో తనకు తెలియడం లేదని ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేసారు. బిజెపి పార్టీలో కొత్త, పాత అనే వాళ్ల భావనలు లేవన్నారు. కోవర్టులు అనే వాళ్లు రాజకీయాల్లోనే కాదు.. అన్ని రంగాలలో ఉంటారని ఈటల రాజేందర్ గుర్తు చేసారు.

### హుజురాబాద్ వస్త.. అందరికి లెక్కలు తేలుస్తా.. స్థానిక ఎన్నికలో నా వాళ్లను గెలిపించుకుంటా..


హుజురాబాద్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన రాజకీయ అంశాలపైన కొందరు సైకోలో సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని విస్తృతమైన ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని అందరిపై పైకి అధిష్టానానికి నివేదికలు అందించానని, ఎవ్వరిని వదిలిపెట్టబోనని, రేపు, మాపో హుజురాబాద్‌కు వస్తా.. అందరికి లెక్కలు తేలుస్తా.. 20ఏళ్లు నాకు అండగా నిలిచిన నా వాళ్లను గ్రామాల్లో వార్డు మెంబర్ మొదలుకుని, సర్పంచ్ దాక, ఎంపిటిసి మొదలుకుని, ఎంపిపి దాక, జెడ్పిటిసి మొదలుకుని, జిల్లా పరిషత్ చైర్మన్‌దాక గెలిపించుకుంటానని ప్రజల ముందుకు వెళ్లి వారి బిడ్డగా గడపగడపకు నావాళ్ల గెలుపు కోసం కృషి చేస్తానని ఈటల రాజేందర్ తన ఇంటికి వెళ్లిన శ్రేణుల్లో మానసిక ధైర్యం నూరిపోసారు. నాకు మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో స్థానిక ఎన్నికలు లేవు. నాకు ఉన్న ఎన్నికలు హుజురాబాద్ ఒక్కటే. నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్ మండలాలలో బిజెపి పార్టీ కార్యాలయాలు ప్రారంభిస్తా.. నిత్యం ప్రజల వాకిళ్లలోనే నిద్రిస్తా. ఎవరు ఆవేదన చెందవద్దు. భారతీయ జనతా పార్టీ ఎప్పుడు నిబద్ధత కల్గిన కార్యకర్తలకు నిలువెత్తు దర్పణంగా నిలుస్తుంది. ఒక గ్రామంలో క్రెడబులిటీ లీడర్ లేకపోతే పార్టీ బతకదని నమ్మిన వాన్ని నేను. మన భారతదేశానికి ప్రధాని మోది దిక్కు అని ఆయన అన్నారు. మోది కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సబ్బండ వర్గాల ప్రజల హృదయాలను గెలుచుకున్నాడు. వ్యక్తి ఎదగకుండా.. గ్లామర్ లేకుండా పార్టీలు ఎదగవు. నాయకుడు ఎప్పుడు మానవ సంబంధాలతో మమేకమై ఉండాలి. కొందరికి మానవ సంబంధాలు అంటే తెలియవు. వాళ్లది మీది మీది డ్రామా కంపెనీలు అని ఈటల తీవ్రంగా దుయ్యబట్టారు.

### హుజురాబాద్ సోషల్ మీడియా రీళ్ల గుట్టు రట్టు చేస్తాం..

తస్మాత్ జాగ్రత్తహుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజ అభిమానం లేని రాజకీయ పరిపక్వత లేని సోపుటాపు లీడర్లు, సోషల్ మీడియాను నమ్ముకుని విచ్చలవిడిగా రీళ్లు తీస్తూ, ఎసి రూముల్లో ఉండి, పోస్టులు పెట్టే సంస్కృతిని మానుకోకపోతే కటకటలు లెక్కపెట్టవల్సి వస్తుంది. తస్మాత్ జాగ్రత్త ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు సోషల్‌మీడియా సంస్కృతిని అరికట్టాలి. తనను కొంద రు స్వార్థపరుల రాజకీయ కుట్రల వల్ల తన ఓటమికి ఎందరో కుట్రలు చేసా రు. ఓడిపోయాను. ఓటమి, గెలుపు రెండు సమానమే. బిజెపి అధిష్టా నం ఇక్కడ అవకాశం ఇచ్చింది. హుజురాబాద్ ప్రజల మాదిరిగానే మల్కా జ్‌గిరి ప్రాంత ప్రజలు ఆధారించారు. ఆశీర్వదించారు. ఎమ్మెల్యేకు వచ్చిన ఓట్ల శాతానికంటే ఎంపికి ఎక్కువ ఓట్లే వచ్చాయని ఆయన అన్నారు. నేను ఇక్కడ బిజెపి పార్టీ బలోపేతానికి నా వంతుగా అహర్నిశలు నాయకులు, కార్యక ర్తలతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న. మీరు కూడా పార్టీ బలోపే తానికి కష్టపడి పనిచేయాలని తిరిగి త్యాగాల గడ్డ హుజురాబాద్‌పై భారతీయ జనతా పార్టీ పతాకం ఎగురవేయాలని ఈటల రాజేందర్ తన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ధైర్యంగా ముందుకు వెళ్లండి. మీకోసం నెలకు 4-5 రోజులు హుజురాబాద్‌లోనే మకాం వేస్తా.. హుజురాబాద్ ప్రజల కాలుకు ముళ్లు కుచ్చితే పన్ను పీకే స్వభావం నాది. నామీద నమ్మ కం.. సత్తా ఉన్నోడు నాతోనే ఉండండి. నమ్మకం లేని వారు సైడ్ అయి పోండి. సముద్రం తుపాన్ వచ్చే ముందు ప్రశాంతంగా ఉంటుంది. నా స్వభా వం అలాంటిదే. నా జోలికి రావద్దు. అడ్డు రావద్దు. అంటూ ఈటల ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీరాం శ్యాం, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం రాజు సురేం దర్‌రాజు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రమారెడ్డి, కొమ్ము అశోక్, వెంకట్ రెడ్డి, కమలాపూర్ వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, విజేందర్‌రెడ్డి, దబ్బెట రాజులతో పాటు సుమారు 1500మంది హైద్రాబాద్‌కు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

## రవాణా శాఖలో నూతన టెక్నాలజీ
# వాహనాలు ఆపరు తనిఖీలు చేయరు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాష్ట్రవ్యాప్తంగా వాహనాలను ఆపకుండానే, తనిఖీలు చేయకుండానే ఆటోమేటిక్!!గా ఫైన్ పడుతుంది. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఎ ఐ కెమెరాలు ఏర్పాటు చేయడానికి రవాణా శాఖ అధికారులు సిద్ధమయ్యారు. అనేక మంది వాహనదారులు రూల్స్ పాటించకుండా, ఫైన్ కట్టకుండా తప్పించుకు తిరిగే వాహనదారులకు ఇక నుంచి తప్పనిసరిగా ఫైన్ చెల్లించాల్సి ఉంటుంది. వాహనాలను ఆపకుండానే , లైసెన్సులు ఇతర ధ్రువపత్రాలు చూడకుం డానే ఫైన్ వేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. త్వరలోరాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ కెమెరాలను (ఏఎన్ పీఆర్) ఏర్పాటు చేయనున్నారు. ఈ కొత్త టెక్నాలజీతో నిబంధనల ఉల్లంఘించే వాహనాల్ని వెంటనే పట్టుకునేందుకు రవాణాశాఖ సిద్ధం అవుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనిచేసే కెమెరాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్నారు. అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.3.30 కోట్ల ఖర్చుతో 30 ప్రాంతాల్లో 60 ఏఎన్‌పీఆర్ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. దీనికోసం పరిపాలనపరమైన అనుమతుల్ని జారీ చేస్తూ రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నిధుల విడుదలకు అన్ని రకాల అనుమతులు త్వరలోనే రానున్నాయి. ఈ నూతన నిబంధనలతోవెహికిల్ టాక్స్ కట్టకపోవడం, ఓవర్ లోడింగ్ వంటి, అతివేగంగా నడపడం నిబంధనలను ఉల్లంఘించే వాహనాల్ని పట్టుకునేందుకు ఈ కెమెరాలు దోహదం చేస్తాయి. ఏఐ సాయంతో వహికిల్ నంబర్ ను ఆటోమేటిక్ గా గుర్తిస్తాయి కెమెరాలు. వెహికిల్ డీటైల్స్ అన్ని అధికారులకు పంపిస్తాయి. దీంతో వేగంగా వెళ్లే వాహనాలను పట్టుకోవడానికి సులభంగా వీలవుతుంది. ఇటీవల కామారెడ్డి చెక్‌పోస్టు వద్ద జూన్ నెలలో ప్రయోగాత్మకంగా కెమెరాలు ఏర్పాటు చేయగా.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమమేధ) ద్వారా వాహనాల సమాచారం క్షణాల్లో తెలిసిపోయిందని దీంతో రవాణా శాఖ రాష్ట్ర ఈ ప్లాను ఉపయోగించడానికి సిద్ధమైంది. ఇదే టెక్నాలజీతో పనిచేసే కెమెరాలు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసి రవాణా శాఖలో పలు చేయడంతో పాటు అధిక ఆదాయాన్ని పొందడానికి ప్రయత్నిస్తున్నారుకెమెరాలకు దూరంగా ఉండి అధికారులు కెమెరా పంపే సమాచారంతో.. వెహికిల్ ను ముందుగానే గుర్తించి దూరంగా ఆపుతున్నారు. అంతేకాకుండా కొందరు వాహనదారులు కెమెరా ఉన్నదని గుర్తించి ఆ ప్రాంతానికి రాగానే అతివేగాన్ని తగ్గించి కెమెరా దాటిపోయిన తరువాత అతివేగంగా వాహనాలు నడుపుతున్నారు. దీంతో కొందరు వాహనాలను అతివేగంగా నడిపించుకుంటూ వెళ్లి ప్రమాదాల గురవుతున్నా రూ . రవాణా శాఖలో ఈ నూతన నిబంధనలతో అతివేగంగా నడపకపోవడం ప్రమాదాలు గురీ కాకుండా అడ్డు కోవడంతోపాటు వెహికల్ సంబంధించిన పూర్తి వివరాలు వెనువెంటనే తెలియనున్నాయి. అలాగే రవాణాశాఖ కు అధిక మొత్తంలో రెవెన్యూ రావడంతో పాటు వాహనాల వివరాలు, మన ప్రమాదాలు జరుగుతే పట్టివేత, వాహనం దొంగతనాల గురయితే అనేక విషయాలలో వాహనదారులు ఇబ్బందులు పడకుండా ఉండడానికి ఎంతో వీలుంటుంది. నూతన నిబంధనలతో రవాణా శాఖకు, వాహనదారులకు ఎంతో ఉపయోగం..బద్రు నాయక్..జిల్లా రవాణా శాఖ అధికారి జగిత్యాల జిల్లా..ప్రభుత్వం త్వరలో రవాణా శాఖలో ఏర్పాటు చేయనున్న ఈ నూతన నిబంధనల వలన వాహనదారులు అతి వేగంగా వాహనం నడపక పోవడంతో పాటు, రిజిస్ట్రేషన్ ,పొల్యూషన్, చోరీకి గురైన, తదితర వాహనానికి సంబంధించిన పూర్తి వివరాలు అంతేకాకుండా రవాణా శాఖ కు వాహనానికి సంబంధించి పూర్తి వివరాలు నిమిషాలలో తెలియనున్నాయి.




## ఆరు హామీల అమలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి పొన్నం ప్రభాకర్

**చిగురుమామిడి, ప్రభాత వార్త:** సైదాపూర్ మండల కేంద్రంలో విశాల పరపతి సహకార సంఘం హాల్ లో శనివారం రోజున నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు ,స్టీల్ బ్యాంక్, కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ తానజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, అధికారులు ముఖ్య నేతలు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ10 సంవత్సరాల నుండి మీరు రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు, పెళ్లి అయి పిల్లలు పుట్టిన ఎన్నిసార్లు అప్లికేషన్ పెట్టినా రాలేదు కానీ ప్రజా పాలన ప్రభుత్వంలో ఇప్పుడు ఈ మండలంలో 1301 రేషన్ కార్డులు ఇస్తున్నాం. రేషన్ కార్డులు రాని వారు దరఖాస్తు చేసుకోవాలి. పార్టీలకు అతీతంగా పేదలకు రేషన్ కార్డులు అందిస్తున్నాం. 1795 మంది పేర్లు కొత్తగా రేషన్ కార్డులో యాడ్ అయ్యాయి. మీ ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వంలో మంత్రి గా మీ పేరు నిలబెట్టేలా చేస్తు హుస్నాబాద్ గౌరవాన్ని పెంచుతున్న. పెద్దలకే పరిమితం అయ్యే సన్న బియ్యం ప్రతి పేదవాడికి పంపిణీ చేస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. 500కి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మహిళలకు ఆర్టిసిలో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులో ఎక్కడమే కాదు ఆర్టీసీ బస్సులకు మహిళా సంఘాలకు ఓనర్లు కూడా అయ్యారు. మొన్ననే ఆర్టీసీ బస్సుల కిరాయిలు మహిళా సంఘాలకు చెక్కులు అందించాం. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు వెంట వెంటనే ఇస్తున్నాం. కార్యక్రమంలో 18 మందికి ఈ మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు ఇస్తున్నాం. 16 లక్షల రూపాయల విలువైన 45 సీఎంఆర్ ఎఫ్ చెక్కులు ఇస్తున్నాం. ఇక్కడ త్వరలో మెడికల్ క్యాంప్ లు కూడా ఏర్పాటు చేస్తాం. మీకు అవసరమైన చికిత్స మా మనిషి దగ్గరుండి చికిత్స చేయిస్తారు. మీరందరూ ఆరోగ్యంగా ఉండేలా మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి హైదరాబాద్ ,వరంగల్ ,కరీంనగర్ లో అవసరమైన చికిత్స చేయిస్తున్నాము. ఈ మండలంలో 35 మహిళా సంఘాలు ఉన్నాయి. ఇప్పుడు ఆరు మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ ఇస్తున్నాం. అందులో 16 రకాల వస్తువులు ఉన్నాయి. దానిని ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చేలా మీరు కృషి చేయాలి, స్టీల్ బ్యాంక్ వినియోగం పెంచాలి. మీ గ్రామాల్లో ఏ కార్యక్రమం జరిగినా స్టీల్ బ్యాంక్ వస్తువులు మాత్రమే వాడాలి. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ ఇతర వ్యాధులు వస్తున్నాయి. కాలుష్యం వల్ల మన ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇందులో మూడు రకాల కిట్స్ ఉన్నాయి. 500,400,300 రకాల కిట్స్ ఉన్నాయి. ఈ మండలంలో ఉన్న కిట్స్ ద్వారా ఒకే సారి వాడితే 10500 మంది ఒకేసారి అన్నం తినవచ్చు, చాయ్ తాగవచ్చు. ఈ మండలంలో ప్రతి హోటల్ లో వంద గ్లాస్ లు చొప్పున ఇప్పటికే ఇచ్చాం. హుస్నాబాద్ నియోజకవర్గంలో దాదాపు 340 హోటల్ లలో 100 చొప్పున గ్లాస్ లు ఇప్పటికే అందించాం. గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తున్నాం. ఈ మండలంలో గత 10 సంవత్సరాల్లో ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు, ఒక్కటి కూడా నిర్మించలేదు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఈ మండలం మొదటి ఏడాది 585 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేశాం. ఇప్పటికే 385 మంది ఇల్లు ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. మీకు డబ్బులు ఇబ్బంది ఐతే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం ఇస్తారు. 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా ఇస్తున్నాం. రాష్ట్రం మొత్తం 600 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు ఇస్తున్నాం. ఈ ఒక్క మండలంలోనే దాదాపు కోటి రూపాయల వడ్డీలేని రుణాలు ఈరోజు మహిళలకు చెక్కులు ఇస్తున్నాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలు ప్రత్యేక పథకాలు తెస్తున్నాం. ఈ మండలంలో ఆరు వీవో భవనాలు కూడా మంజూరు చేశాం. ఇటీవల 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా విడుదల చేశాం. నియోజకవర్గంలో ఒక గుంట భూమి కూడా వృధా ఉండదు. ఆయిల్ ఫాం, డ్రాగన్ ఫ్రూట్ ఇతర ఏ పంటలు అయినా వేయండి. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల భూసేకరణ జరుగుతుంది. మీ పంట పొలాలకు త్వరలోనే సాగు నీరు అందిస్తున్నాం. చదువుకు సంబంధించి పిల్లలను బడికి పంపకపోతే తప్పు అవుతుంది. గురుకుల పాఠశాలల్లో మెస్ చార్జీలు కూడా పెంచాం. మీ ఊర్లకు ప్రైవేట్ బస్సు రాకుండా చేసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తే మీ ఊరుకు 5 మంచి పనులు చేస్తా. మీ గ్రామాల్లో ప్రతి ఇంట్లో ఈరోజు నుండే మునగ, నిమ్మ , జామ ,కరివేపాకు చెట్లు నాటాలి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

# సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర సైబర్ నిందుతుడు అరెస్ట్

◆ జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర సైబర్ నిందితుడిని అరెస్టు చేసినట్లు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూహైదరాబాద్ లోని చింతల్,వెంకటరామిరెడ్డి నగర్ కు చెందిన మొహమ్మద్ కలీం పాషా, తండ్రి: బాబుజానీ పరిచయం ఉన్న హైదరాబాద్ కు చెందిన రషీద్ ఇద్దరు కూడా చెడు వ్యసనాలకు బానిసలు అయ్యి ఎలాగయినా తక్కువ సమయములో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యముతో ఆన్లైన్ ద్వారా ప్రజలను సులువుగా మోసగించి డబ్బులు సంపాదించ వచ్చునే నిర్ణయించుకుని,రషీద్ కి పరిచయం ఉన్న అంకిత్ అనే వ్యక్తి వద్దకు 2025 సంవత్సరములోని ఫిబ్రవరి నెలలో ఇద్దరు కలసి కలకత్తాకు వెళ్లి ఆన్లైన్ ద్వారా ప్రజలను ఎలా మోసాగించాలో అడుగగా అంకిత్ వారికి ఆర్ బి ఎల్ క్రెడిట్ కార్డు కొరకు దరకాస్తు చేసుకొని కార్డు వచ్చిన తరువాత యాక్టివేషన్ కొరకు చూస్తుంటారో వారి యొక్క పేర్లు, ఫోన్ నంబర్స్, క్రెడిట్ కార్డు నంబర్స్ , పాన్ కార్డ్ నెంబర్ లను అంకిత్ వారిద్దరికీ వాట్సాప్ ద్వారా పంపిస్తానని,వాటితో క్రెడిట్ కార్డు కొరకు దరకాస్తు చేసుకొన్న వారితో క్రెడిట్ కార్డు కస్టమర్ కేర్ లాగా వీరిద్దరూ మాట్లాడి వారిని నమ్మించి మోసాలకు పాల్పడే వారు అందులో భాగంగా క్రెడిట్ కార్డ్ యాక్టివేషన్ కొరకు బాధితులతో మాట్లాడి వారికి అంకిత్ పంపిన ఏపీకే లింక్ ను పంపితే లింకును క్లిక్ చేసినా లేదా ఇన్స్టాల్ చేసుకున్నా వారి ఫోన్ హాక్ అయ్యిన తదుపరి క్షనాలలో అంకిత్ వారి క్రెడిట్ కార్డులలో ఉన్న డబ్బులను ఈ కామర్స్ ద్వారా కొనుగోళ్ళు జరిపి డబ్బులన్నీ కాజేసేవాడు. అంకిత్ చెపినట్లు మహమ్మద్ కలిమ్, రసిద్ చేసినందుకు ప్రతి లక్ష రూపాయలకు 2,500/ చొప్పున రాపిడో కొరియర్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా వీరిద్దరికీ డబ్బులు పంపించేవారు. అంకిత్ కేవలం వీరితో వాట్సాప్ ద్వారా మాత్రమె మాట్లాడుతూ క్రెడిట్ కార్డు దారుల వివరాలను పంపుతూ, వీరిద్దరూ ఉపయోగించడానికి రాపిడో కొరియర్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా మొబైల్ ఫోన్స్, సిమ్ కార్డులను పంపిస్తా మోసాలకు పాల్పడేవారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన సురేష్ కుమార్ అనే వ్యక్తి వీరి చేతిలో మోసపోగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా సిరిసిల్ల పట్టణ పోలీసులు జిల్లా సైబర్ టీం ఆర్ఎస్ ఐ జునైద్, గంగరెడ్డి, కిట్టు, మహేష్ ఆధ్వర్యంలో టీమ్ ఏర్పటు చేసి సాంకేతికత ఆధారంగా హైదరాబాద్ లో పట్టుకోవడం జరిగిందని మిగితా ఇద్దరు నిందితులను త్వరలో పట్టుకోవడం జరుగుతుదన్నారు.అంతర్ రాష్ట్ర సైబర్ నిందుతున్ని పట్టుకోవడంలో కృషి చేసిన సైబర్ ఆర్.ఎస్.ఐ జునైద్, సైబర్ టీమ్ గంగరెడ్డి,కిట్టు, మహేష్,శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ లను ప్రత్యేకంగా అభినందించారు. వాట్సాప్ లో ద్వారా ఏపీకే లింకులు వస్తే ఓపెన్ చేయవద్దని అన్నారు. వ్యసనాలకు అలవాటు పడి సైబర్ నేరాలు చేయడం జరుగుతుందని అన్నారు.దేశవ్యాప్తంగా ఎన్ సి ఆర్ పి పోర్టల్ నందు 60 ఫిర్యాదులు , సుమారు 50 లక్షల రూపాయల మోసాలు జరిగాయన్నారు.ఒక కారు,06 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

## సింగరేణి యాజమాన్యం టిబిజికెఎస్ నేతల బదిలీలను ఉపసంహరించుకోవాలి

◆ రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ

◆పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరకంటి చందర్

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి యాజమాన్యం టిబిజికెఎస్ నేతలు మాదాసు రామ్మూర్తి, బాలసాని కొమురయ్యల బదిలీలను ఉపసంహరించుకోవాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరకంటి చందర్ డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 2 జిఎంకు మాజీ ఎమ్మెల్యే చందర్ శనివారం వినతి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ ప్రేరేపితమైన ఇటువంటి బదిలీల వల్ల పారిశ్రామిక అశాంతి నెలకొంటుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని కార్మిక వర్గాన్ని చైతన్యపరిచి తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమాన్ని అగ్రభాగాన ఉంచిన టిబిజికెఎస్ నాయకుల అనవసరపు బదిలీలను సింగరేణి యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోకపోతే సింగరేణి వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ టిబిజికెఎస్ను కలుపుకొని కలిసి వచ్చే సంఘాలను కూడా కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా 8 నెలల సర్వీసు, 13 నెలల సర్వీస్ ఉన్న ఇద్దరి కార్మికుల్ని బదిలీ చేయడం అంటేనే ఇది రాజకీయ ఒత్తిడితో చేసిందని తెలుస్తుందని అన్నారు. ఇటువంటి ఒత్తిళ్లకు సింగరేణి యాజమాన్యం లొంగి కార్మిక వర్గాన్ని అశాంతికి గురిచేసే చర్యలకు పాల్పడడం సరైన విధానం కాదని అన్నారు. సింగరేణి అధికారులు రాజకీయ కబంధహస్తాల్లో ఇరికి నలిగిపోతున్నారని, ఇటువంటి చర్యల ద్వారా కార్మిక వర్గం మద్దతు కూడా కోల్పోయే పరిస్థితిలో ఉంటాయని అన్నారు. అధికారులు ఇప్పటికైనా అనవసరపు బదిలీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ 2 ఉపాధ్యక్షులు ఆయిలి శ్రీనివాస్, కేంద్ర ఉపాధ్యక్షులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, బేతి చంద్రయ్య, మామిడి తిరుపతి, ముసుకుల అనిల్ రెడ్డి, మల్లేశ్వరరావు, హరి ప్రసాద్, దాసరి శ్రీనివాస్, శ్రీనివాస్, కమలాకర్ రవి, శ్రీనివాస్, గెల్ల సదయ్య, రాజేశం, మధుకర్, మహేందర్, నరేందర్, కుమార్ నాయక్, మొగిలి, రాకేష్, మల్లారెడ్డి తదితరులున్నారు.

## పదవరోజుకి చేరిన భగవద్ గీత శిక్షణ తరగతులు


జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని శ్రీ పుల్లూరి నారాయణ దాసు ఆశ్రమం లో శ్రీ వేముల రాంరెడ్డిచే జరుగుతున్న భగవద్ గీత శిక్షణ తరగతులు ఈ రోజు 10 వ రోజు ఘనంగా ముగిశాయి.ఈ రోజు ,14 వ అధ్యాయంలోని గుణత్రయ విభాగయోగము గురించి ఆచార్యులు రాంరెడ్డి చాలా చక్కగా తనదైన శైలిలో తాత్పర్య సహితంగా, ఒక్కొక్క పదాన్ని విడమర్చి అందరికీ అర్థమయ్యే రీతిలో చెప్పారు. వారు మధ్య, మధ్య,ఎన్నో అద్ద కథలు, సామెతలు చిన్నకథలు, హాస్య చలోక్తులు సామాన్యులకు కూడా అర్థమయ్యే రీతిలో చెబుతుంటే, నవ్వుల జల్లులు కురిపిస్తుంటే శ్రోతలు ఆనందంగా హాయిగా నవ్వడం మనకు కనిపిం చిందని అన్నారు. ఆచార్యుల వారు చెప్పే సంస్కృత శ్లోకాలను ఎంతో శ్రద్ధతోవినడం పటించడం, ఈ సంస్కృత శోకాల్ని తప్పకుండా నేర్చుకోవాలనే తపన మహిళల్లో కనిపించిందని, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం తెలిపారు. ఈ భగవద్గీత శిక్షణా తరగతుల వల్ల,వీటిని నేర్చుకోవడం వల్ల, సమాజానికి మేలు కలుగుతుందని మానసిక ఉల్లాసం వస్తోందని, అంతరాత్మ శుద్ధి అవుతుందని, వాక్ శుద్ధి కలుగుతుందని, ప్రతినిత్యం ఈ భగవద్గీత శ్లోకాలు చదవాలని అన్నారు. ఈ నాటి కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ పాల్గొని భగవద్గీత యొ ప్రాసశాస్త్యా న్నీ వివరించారు. ఈనాటి కార్యక్రమంలో నారాయణదాసు ఆశ్రమ ప్రధాన అర్చకులు ఉమాశంకర్, శివ ప్రియ, నిర్వాహకులు ఎలగందల కైలాసం, నూనె కుమార్, మార రాజేశం, కటుకం సురేష్, మరియు వ్యాఖ్యాతగా పాం పట్టి రవీందర్,రావూరి వ్యవహరించారు. మాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ జెఇఇ మెయిన్స్, ఎంసెట్ క్లాసెస్ ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆన్లైన్ జెఇఇ మెయిన్స్, ఎంసెట్ క్లాసెస్ ప్రారంభమయ్యాయి. ఈ క్లాసెస్కు సంబంధించిన అడ్మిషన్లు కూడా ఇవ్వడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు నేరుగా కళాశాలకు రావాలని సూచించారు.

# నేరాలు-దారుణాలు

## రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల, పూడూరు రైల్వే స్టేషన్ మధ్య రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృత దేహంను గుర్తించారు, సుమారు 55 నుండి 60 ఏళ్లలోపు వయసు గల వ్యక్తి శుక్రవారం రాత్రి ఎదురుగా రైలు బండి వల్ల మరణించి ఉంటాడని అనుమానిస్తున్నట్లు, వ్యక్తికి సంబంధించిన వివరాలు లభించలేదని, నలుపు రంగు ప్యాంటు, గడుల ఫుల్ షర్టు వేసుకొని ఉన్న వ్యక్తి మృతదేహాన్ని శనివారం పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు జి ఆర్ పి ఎస్ ఐ మంచిర్యాలకి బదులాయించి దర్యాప్తు చేస్తున్నట్లు ఇతనికి సంబంధించిన సమాచారం తెలిసినవారు, మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 83285 12176,9701112343 లో సంప్రదించాలని మల్యాల ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు,

## మండలం లో రెచ్చి పోతున్న బ్యాటరీల దొంగలు

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలంలో వివిధ గ్రామాల్లో వాహనాల బ్యాటరీల దొంగలు రోజు రోజుకు రెచ్చిపోతున్నారు. సుందరగిరి, ఇందుర్తి,ముదిమాణిక్యం, రామంచ గ్రామాల్లో ఎక్కువగా వ్యవసాయ ట్రాక్టర్ల బ్యాటరీలు వ్యవసాయ క్షేత్రం దగ్గర పని పూర్తి అయిన తరువాత సాయంత్రం పొలం వద్దనే ట్రాక్టర్ ఉంచి ఇంటికి రాగా, తిరిగి తెల్లవారి వెళ్లి చూడగా బ్యాటరీలు మాయం అవుతున్నాయని అంటున్నారు. ఈ సీజన్ లో పొలాలు దున్నడం ఎక్కువగా ఉండడంతో రాత్రిళ్ళు ట్రాక్టర్లను పొలం వద్దనే ఉంచడం గమనిస్తున్న దొంగలు అదను చూసి బ్యాటరీలను దొంగతనం చేస్తున్నారు. ఇలాంటి దొంగతనాలు మరో చోట జరగకుండా ఉండాలంటే ట్రాక్టర్ ఓనర్స్, డ్రైవర్లు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక పోలీసులు ఈ ట్రాక్టర్ల బ్యాటరీల దొంగలను త్వరగా పట్టుకోవాలని వివిధ గ్రామాల రైతులు కోరుతున్నారు. వ్యవసాయ బావుల వద్ద, విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ల వద్ద కాపర్ వైర్ల చోరీలు కూడా పెరుగుతున్నాయి.

## అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ చలిగల్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ముస్కెం పోచమ్మలు గౌడ్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో శాస్త్రచికిత్స కాగా శనివారం రోజున వారి నివాసానికి వెళ్లి పోచమల్లు గౌడుని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ వెంట ప్యాక్ ఛైర్మెన్ ఆయిల్నేని సాగర్ రావు కుంటి వెంకన్న,వేయిగల్ల బురగంపల్లి గంగాధర్, లక్మన్,వెల్మల రాములు తదితరులు పాల్గొన్నారు.

## IIవ గనిలో జిఎం తనిఖీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి జిడికె 11వ గనిని ఆర్జీ 1జిఎం డి.లలిత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గని ఏజెంట్ కార్యాలయంలో గనికి సంబంధించిన మ్యాపులను పరిశీలించారు. గని వివిధ సీమ్ల ప్యానెల్, గని ప్లాన్లను పరిశీలించారు. గని ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ చర్యల గురించి వివరించారు. అనంతరం గనిలోని 3వ సీమ్ ఎల్హెచ్డి సెక్షన్లో పని స్థలాలను పరిశీలించారు. ఎల్హెచ్డి సెక్షన్లోని అన్ని పని స్థలాలలో వెంటిలేషన్ ఇన్స్ట్రుమెంట్స్తో గాలి క్వాలిటీ, క్వాంటిటీ చెక్ చేశారు. ఈ కార్యక్రమంలో గని ఏజెంట్ చిలక శ్రీనివాస్, మేనేజర్ బి.మల్లేశం, గని వర్క్స్ మెన్ ఇన్స్పెక్టర్ యాస శ్రీనివాస్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ జి.నరేష్ తదితరులున్నారు.

## డిగ్రీ ఫలితాలలో రామకృష్ణ విద్యార్థుల విజయకేతనం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



శుక్రవారం సాయంత్రం ప్రకటించిన శాతవాహన యూనివర్సిటీ డిగ్రీ రెండవ, నాలుగవ ,ఆరవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. కళాశాలకు చెందిన బాలే దివ్య బీ జెడ్ సి లో 9.31జిపిఏ, గెల్లే కావ్య బీకాం లో 9.15 జిపిఏ, రాచర్ల శైలజ బీ జెడ్ సి లో 9.15 జిపిఏ, గొల్లపల్లి భావన బి జెడ్ సి లో 9.06 జిపిఏ, అసిమా నిషాత్ బీ జెడ్ సి లో 9.02 జిపిఏ, చేపూరి శ్రీవల్లి ఎం ఎస్ టి డి ఎస్ లో 8.99 జిపిఏ, రాజ్ పురోహిత్ నికిత బీకాం లో 8.9 జిపిఏ , చెన్నూరి కృష్ణవేణి బి జెడ్ సి లో 8.9 జిపిఏ , కూన పెల్లి మోనిక ఎంపీసీఎస్ లో 8.89 జి పి ఏ, అతికేం విష్ణువర్ధన్ బీ జెడ్ సి లో 8.69 జిపిఏ ఎనుగందుల వైష్ణవి బీబీఏలో 8.68 జిపిఏ ,చొక్క ల స్నేహిత బీకాంలో 8.68, కల్లెడ అఖిల ఎంపీసీఎస్ లో 8.61 జిపిఏ ,తోట రచన ఎంపీసీఎస్ లో 8.54 జీపీఏ, బాద నవీన బీకాం లో 8.54 జిపిఏ సాధించి యూనివర్సిటీలోనే అత్యుత్తమ స్థానంలో నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం అభినందించారు.

## శాకంబరి అవతారంలో వాసవి మాత

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



వాసవిమాత పునఃప్రతిష్ఠ లో భాగంగా వాసవి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకుడు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని వాసవి మాతను శాకంబరి రూపంలో అలంకరణ చేసి, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ముందుగా అమ్మ వారికి అభిషేకం, లలితాపారాయణం , చండి హోమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైశ్య సంఘ అధ్యక్షుడు మోటూరి రాజేంద్రప్రసాద్ , కోశాధికారి నీలి సంతోష్ , పడిగెల శ్రీనివాస్ , పవన్ , నీలి కాశీనాథం, మహిళలు పాల్గొన్నారు

## చెత్త సేకరణ ఆటో డ్రైవర్లను యధావిధిగా కొనసాగించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి

**కోరుట్ల, ప్రభాతవార్త :**



చెత్త సేకరణ ఆటో డ్రైవర్లను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ రవీందర్ కు కోరుట్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. కోరుట్ల పట్టణంలోని 33 వార్డులకు సంబంధించి చెత్త సేకరించే ఆటో డ్రైవర్లను ఇతర వార్డులకు బదిలీ చేయడం వలన కొత్త వార్డులలో డ్రైవర్లకు సరైన అవగాహన లేక వార్డులలోని ప్రజలకు వర్షాకాలం అవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. చెత్త సేకరణ విషయంలో గత ఆరు సంవత్సరాలుగా పూర్తి అవగాహన కలిగిన డ్రైవర్లను తిరిగి అదే వార్డులో కొనసాగించి వార్డులలో పారిశుద్ధ్య పనులు యధావిధంగా జరిగేలా సహకరించాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఫహీమ్, మాజీ కౌన్సిలర్లు సజ్జు, పేర్ల సత్యం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మురళి, వాసిక్, ఆనంద్ చిత్తారి, అస్లం, అర్బాజ్, ఇమ్రాన్, ఉమార్ తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ సంస్కృతిలో అంతర్భాగమే బోనాల పండుగ

**మేడిపల్లి, ప్రభాతవార్త :**




మేడిపల్లి మండలం లోని పోరుమల్ల, కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆదర్శ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర బోనాల పండగ ను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కరుణ, నాగసుధారాణి, స్వర్ణలత లు మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి లో బోనాలు బాగమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్య క్రమాల్లో ముందుడటం చాలా ఆనందంగా ఉందన్నారు. బోనాల ప్రాముఖ్యత విశిష్ట త గురించి విద్యార్థులకు వివరంచారు. విద్యార్థులు పోతరాజు అమ్మవారి వేషాలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకటు ్టకున్నాయి. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు వినోద రమేష్, నరేందర్, మల్లేశం, శ్రీనివాస్, అశోక్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాధితునికి ఎల్ వో సి మంజూరు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణానికి చెందిన గోడికే రాజు కుమారుడు హర్షవర్ధన్ ఇటీవల అనారోగ్యానికి గురవగా చికిత్స కోసం రూ. 4 లక్షల 50 అవసరమవుతాయని వైద్యులు చెప్పారు. ఈ విషయం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ కు కుటుంబ సభ్యులు తెలుపగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు రావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను సంప్రదించడంతో హర్షవర్ధన్ వైద్య చికిత్స కోసం రాష్ట్ర ప్రభుత్వ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 4.50 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఆపదలో తమను ఆదుకున్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## చిట్యాల పల్లి లో పల్లె పల్లెకు కాంగ్రెస్

**చొప్పదండి ప్రభాతవార్త,** పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిట్యాలపల్లి గ్రామంలో గ్రామ ఇంచార్జి నిజానపురం చందు గ్రామశాఖ అధ్యక్షులు సముద్రాల మల్లేశం గార్ల ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజల నుండి పలు సమస్యలపై వచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు చిట్యాలపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని గ్రామంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ఇప్పించడంతో పాటు ప్రతీ ఎకరానికి రైతు భరోసా నిధులను విడుదల చేయించారన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారి సహకారంతో చిట్యాలపల్లి నుండి గుమ్లాపూర్ వరకు 4.50 కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన తారు రోడ్డు నిర్మాణ పనులు వేగంగా నడుస్తున్నాయని అలాగే చిట్యాలపల్లి నుండి ఆర్నకొండ గ్రామం వరకు బిటి రోడ్డు మరమ్మత్తులకు నిధులు మంజూరయ్యాయని త్వరలో టెండర్లు పిలిచి పనులు చేపడతామన్నారు. రాబోవు రోజుల్లో చిట్యాలపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ ఛైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, చిట్యాలపల్లి మాజీ సర్పంచ్ ఎన్నం మనోహర్, మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ రావు, మధు, సాయి పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు,ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, కొత్తూరు శంకరయ్య, అనుమల్ల సత్యం, గాజంగి రాములు, చుప్ప శ్రీనివాస్, పెరుమాండ్ల రవి, కాసు వేణుగోపాల్ రాజు, పెరుక శ్రీనివాస్, కళ్యాణపు శ్రీనివాస్, బండారి రాజేష్, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, కొలపురి శ్రీకాంత్, పాల్గొన్నారు...



# కోరుట్ల వార్త



## షాదీ ముబారక్ చెక్కుల విడుదలకు ఆర్డిఓ కు వినతి

**కోరుట్ల, ప్రభాతవార్త :**



షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన చెక్కులు ఇప్పటికీ పేద ముస్లిం కుటుంబా లకు అందక పోవడంతో సమాజ్‌వాదీ పార్టీ తెలంగాణ స్టేట్ సెక్రటరీ, యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్,ముస్లిం తెగల సంఘం అడ్వైజర్ ముహమ్మద్ ముజాహిద్ ఆధ్వర్యంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెళ్లిళ్లు జరిగి సంవత్సరం దాటినప్పటికీ చెక్కులు జారీ కాకపోవడం వల్ల బాధిత కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయన్నారు. ప్రస్తుతానికి బడ్జెట్ మంజూరు అయి, కేవలం ముద్రణ, పంపిణీ ప్రక్రియ మాత్రమే మిగిలి ఉందని పేర్కొంటూ ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే చెక్కులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిజె కోరుట్ల ఉపాధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ బారి, మహమ్మద్ నజీబ్ పాల్గొన్నారు.

## కోరుట్ల పబ్లిక్ స్కూల్లో ఆషాడ మాస బోనాలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్ లో తెలంగాణ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, అమ్మాయిలు సాంస్కృతిక దుస్తులు ధరించి బోనాలు మోసుకొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.!! బాలురు పోతరాజు, పెద్దపులి వేషాలలో సందడి చేశారు. పోచమ్మ అమ్మవారికి విద్యార్థులు బోనాలను అర్పించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ జానపద సంస్కృతిని తెలిపేలా!! ఈ వేడుకలు ఎంతో ఉత్సాహంగా కొనసాగాయి. విద్యార్థుల మనసుల్లో సాంస్కృతిక విలువలు పెంపొందించేలా కేపీఎస్!! పాఠశాల ఎప్పుడూ ముందుంటుందని స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రేత అరెస్ట్

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్లకి చెందిన ఇద్దరు వ్యక్తులు నాందేడ్ నుండి నిషేధిత గంజాయి తీసుకొని వచ్చి కోరుట్లలో అమ్ము తుండగా ఒక వ్యక్తిని శనివారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. ఆ వ్యక్తి వద్ద నుండి 200 గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోన్ స్వాధీన పరుచుకున్నామన్నారు. ఒక వ్యక్తి పరారు లో ఉండగా అదుపులో ఉన్న వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు వివరించారు.

# విద్యార్థులకు దంతాలపై అవగాహన సదస్సు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ సౌజన్యంతో శనివారం రోజున జగిత్యాల మండలం రూరల్ గ్రామంలోని కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు దంతాలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఎల్ జి రాం హెల్త్ కేర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూఎల్ జి రామ్ హెల్త్ కేర్ సొసైటీ ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పల్లె పట్టణ నిరుపేదలకు ఉచిత వైద్యం అందించాలని నేపథ్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు దానికి అనుగుణంగా పిల్లలకు విద్యార్థులకు ఆరోగ్యం పైన దృష్టి పెంచుకోవాలని ఉద్దేశంతో పాటు ఆరోగ్యవంతమైన దంతాల కోసం దంత వైద్య నిపుణులతో అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు ఉపాధ్యాయులు విద్యను ఏ విధంగా అందిస్తారో అలాగే వైద్యులు కూడా ఆరోగ్యకరమైన జీవన శైలి జీవన విధానాన్ని మార్చుకునేందుకు తగిన సలహాలు ఇస్తారన్నారు మానవ శరీరంలో అతి ముఖ్యమైన దంతాలు కండ్లు వాటిని సున్నితంగా జాగ్రత్తగా పరిరక్షించుకుంటూ ఆరోగ్యంగా ఉండాలన్నారు విద్యార్థులు ఉదయం లేవగానే చక్కగా బ్రష్ చేసుకుని పద్ధతిగా దంతాలను శుభ్రపరచుకోవాలని దంతాలు సరైన పద్ధతిలో శుభ్రపరచుకోకపోతే ఆరోగ్య సమస్యలు ఎదురైతాయి అని వాటిపై అవగాహన కార్యక్రమంతో పాటు 800 మంది విద్యార్థిని విద్యార్థులకు టూత్ బ్రష్ పేస్టు టంగ్ క్లీనర్ అందించి పండ్ల పంపిణీ చేయడం జరిగింది డాక్టర్ల బృందం ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసుకొని పిల్లలందరికీ దంతాల సమస్యల గురించి స్క్రీనింగ్ చేస్తూ వాటికనుగుణంగా



మెడిసిన్ ఉచితంగా అందించారు పిల్లలందరూ దంత సమస్యలు రాకుండా దంతాలు ఏ విధంగా కాపాడుకోవాలని డాక్టర్లు వివ రంగా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డిఇఓ రాము ఎంఈఓ గాయత్రి సివిల్ హాస్పిటల్ ఆర్ఎంఓ సుమన్ మోహన్ రావు శ్రీపతి సెక్రోటోరియల్ అధికారి రాజేశ్ ప్రిన్సిపల్ సరితదేవి వైస్ ప్రిన్సిపాల్ నాగేష్ ఉపాధ్యాయుల బృందం వైద్యుల బృందం డాక్టర్ యస్.కల్యాణ్ కుమార్ డాక్టర్ టి.అమిత రెడ్డి డా.ఎల్ .వైజయంతి డా.యన్.లావణ్య డా.ఎల్ మణికంఠ ఎల్ శ్రీనివాస్ ఎల్ కార్తికేయ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ గట్టు సతీష్ ప్రధాన కార్యదర్శి ఆయిల్నేని సాగర్ రావు కండ్లపెల్లి మాజీ సర్పంచ్ చందా శేఖర్ రావు వొళ్ళెం మల్లేశం వొళ్ళాల గంగాధర్ దయ్యాల మల్లారెడ్డి కోరుకంటి రాము కుడిక్యాల సర్వేశ్వర్ గంగిపెల్లి వేణు మాధవ్ కునమల్ల రాజం గంగిపెల్లి శేకర్ పెండం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త



## రాష్ట్రస్థాయి భాస్కెట్ బాల్ పోటీలకు అంతర్గాం ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపిక

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జోగులాంబ గద్వాల జిల్లా ఉత్తనూరులో జరిగే జూనియర్ రాష్ట్ర స్థాయి బాస్కెట్బాల్ పోటీలకు జగిత్యాల్ రూరల్ మండల అంతర్గాం ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని కుమారి అల్లెపు పూజ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీ సింగు సత్తయ్య తెలిపారు. ఈనెల 22వ తేదీ నుంచి గద్వాల జిల్లా ఉత్తనూర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ సింగు సత్తయ్య విద్యార్థిని పూజకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థినిని రాష్ట్ర స్థాయి పోటీల నుండి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని, భవిష్యత్తులో మంచి క్రీడాకారిణిగా ఎదగాలని, పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. విద్యార్థిని ఎంపిక పట్ల అంతర్గమ్మ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ చీటి భూపతిరావు, ఉపాధ్యాయులు బాలె సరోజ, ఎర్రోజు అనిత, మాడ రజనీకర్ రెడ్డి, రాజేందర్, ఫక్రుద్దీన్, శరత్, అంతర్గాం గ్రామ ప్రముఖులు, ఒడ్డెర కాలనీ వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థిని ఎంపిక కావడానికి కృషి చేసినటువంటి అంతర్గం పాఠశాల వ్యాయామ ఉపాధ్యా యులు శ్రీ కొండ పలుకుల కోటేశ్వరరావు గారికి, జగిత్యాల భాస్కెట్ బాల్ అసోసి యేషన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, సెక్రటరీ విశ్వప్రసాద్, సభ్యులు శ్రీ కృష్ణ ప్రసాద్, వేణు, పాఠశాల పూర్వ వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీ అజయ్ బాబుకు ప్రధానోపాధ్యాయులు సింగు సత్తయ్య గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముగిసిన ఇన్స్పైర్ అవార్డ్స్ అవగాహన సదస్సులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా కేంద్రం లోని టీచర్స్ భవన్ (డి.సి.ఇ.బి) నందు రెండు రోజులుగా జరుగుతున్న ఇన్స్పైర్ అవార్డ్స్ అవగాహన సదస్సులో జిల్లా విద్యాధికారి శ్రీ రాము మాట్లాడుతూ నవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంగా ప్రతి పాఠశాలలో ఐడియా బాక్స్‌ను ఏర్పరిచి విద్యార్థులచే సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తింపచేసి వాటిని ఒక పేపర్ పైన రాసి ఐడియా బాక్స్ లో వేయడం... అందరితో చర్చించి ఆ సమస్యలకు పరిష్కారం కనుక్కోవడం. సమాజంలో ఎక్కువమంది ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కరించే లాంటి నూతన ఆవిష్కరణలు జాతీయ స్థాయికి ఎంపిక అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది కావున దీని గురించి విద్యార్థులకు వివరించి నాణ్యమైన ఉత్తమమైన ఆలోచనలతో నామినేషన్లు వేయాలని హాజరైన ఉపాధ్యాయులకు ఆదేశించారు. నామి నేషన్లు వేసే ప్రక్రియ పై రాజ్ కుమార్ ,వినూత్న ఆలోచనలు సేకరించడంపై సునీల్, ఆకు రాజు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. కరీంనగర్ రిసోర్స్ పర్సన్ సెర్చ్ మల్లేశం మన చుట్టూ ఉన్న సమస్యలు వాటికి పరిష్కార మార్గాలు ఎలా ఆలోచించాలో వివరించారు .జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా లోని ప్రతి పాఠశాల నుండి ఐదు నామినేషన్లు వేసి జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎక్కువ ప్రదర్శనలు ఎంపి కయ్యే విధంగా అందరూ ప్రయత్నిం చాలన్నారు.గతం లో సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న మెట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సతీష్ మరియు గతం లో జాతీయ స్థాయి ఇన్స్పైర్ పోటీలలో పాల్గొన్న గైడ్ టీచర్ శారద ను ఈ సందర్భంగా సన్మానించారు.

## జాబితాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండల రూరల్ జాబితాపూర్ గ్రామంలో శనివారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ మంజూరు పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మా సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని సహకరించిన మాజీ మంత్రి జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఈదుల రాములు మాజీ సర్పంచ్ నీలం లక్ష్మి నరసయ్య మారిశెట్టి లక్ష్మణ్ అరిగెల విజయ్ చిత్తారి రెడ్డి జోగం రవీందర్ మారిశెట్టి సతీష్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణ

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిరోధక అవగాహన కార్య క్రమంలో భాగంగా జిల్లా పోలీసు విభాగం చే వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణ చేపడుతున్నట్టు ఎస్సై రాజు తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మండల స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నమని ఎస్సై తెలిపారు. మండల స్థాయి,సర్కిల్ స్థాయి,జిల్లాస్థాయి ల లో ఈ పోటీలు ఉంటాయని అన్నారు. జులై 21 సోమవారం రోజున బీర్పూర్ జెడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి బెస్ట్ టీం ను సర్కిల్ స్థాయికి పంపుతామని, తర్వాత బెస్ట్ టీం ను జిల్లాస్థాయి టోర్నమెంట్ కు పంపి అక్కడ జిల్లాస్థాయి పోటీలు నిర్వహణ జరుగుతుందని తెలిపారు. సోమవారం రోజున బీర్పూర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్లో జరిగే మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు యువత పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆకాంక్షి ంచారు.

## అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



టీజిఎస్ఆర్టిసి జగిత్యాల డిపో అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు.అద్దె బస్సుల యజమానుల సంఘం జగిత్యాల డిపో అధ్యక్షులుగా మంత్రి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా చుక్క వేణుగోపాల్, ఉపాధ్యక్షులుగా శీలం సంతోష్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా కాసం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా వాల్గొండ సురేష్, గౌరవ అధ్యక్షులుగా సాగి రామారావు, గిరి వెంకటరమణ, కార్యవర్గ సభ్యులుగా ముకుంద కొమురయ్య, రాచకొండ కుమారస్వామి, వేముల మహేష్, మాదాడి రాజ రాకేష్ రావు, కొలగాని మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జగిత్యాలలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ కలసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## క్రెడాయ్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణుకు సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో జగిత్యాల క్రెడాయి (కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా), జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా నియమితులైన అడువాల లక్ష్మణ్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు.ఈ కార్యక్రమంలో క్రెడాయి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ చల్లా గోవర్ధన్ రెడ్డి, దాసరి మహేందర్, దీకొండ లక్ష్మీపతి, మానాల పుల్లయ్య, పాంపట్టి రవీందర్, అనంతుల శ్రీనాథ్, కాల్వ మధుకర్ రెడ్డి, గుంటుక గోపి, మ్యానపురి రవి, కస్తూరి గంగాధర్, ముచ్చర్ల దీపక్ రెడ్డి, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, ఉపాధ్యక్షులు భోగ రాజ్ కుమార్,కార్యవర్గ సభ్యులు, ఎలిగేటి నరసయ్య, మహిళలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపార రంగాల్లో రాణించాలి

### ◆మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మహిళా సంఘాల బలోపేతానికి మహిళలు వ్యాపార రంగంలో రాణించాలని,సంఘాల ఆధ్వర్యంలో తయారు చేసిన ఉత్పత్తులు మార్కెట్ లో సరఫరా చేస్తూ,ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.పట్టణంలోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో మెప్మ కార్యాలయంలో శనివారం స్వయం సహాయక మహిళా సంఘాలు,పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్రోడక్ట్ మేళా నిర్వహించారు.కాగా పట్టణంలోని వివిధ వార్డుల నుండి మహిళా సంఘం సభ్యులు వారిచే తయారు చేయబడిన ఉత్పత్తులను,వారు నిర్వహిస్తున్న వ్యాపారమునకు సంబంధించిన వస్తువులను అమ్ముకొనుటకు మేళాలో ప్రదర్శించారు. ఇందులోభాగంగా పట్టణ ప్రజలు,చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు మేళాను సందర్శించి వారికి కావలసిన వస్తువులను కొనుగోలు చేయడం జరిగిందని,ఇట్టి మేళాకు విశేష స్పందన రావడంతో మహిళా సంఘం సభ్యులు సంతోషం వ్యక్తం చేశారని కమిషనర్ పేర్కొన్నారు. ఈసందర్భంగా కమీషనర్ మోహన్ మాట్లాడుతూ..మహిళా సంఘం సభ్యులు వారి ఉత్పత్తులను నాణ్యమైన రీతిలో తయారు చేసి వ్యాపార లబ్ది పొందాలని, తద్వారా ఆర్థికంగా ఎదిగి మరొకరికి మార్గదర్శకం కావాలని,మహిళా సంఘాల ఉత్పత్తులకు బ్యాంకు ద్వారా సహాయం చేయుటకు మెప్మా సిబ్బంది సహకరిస్తారని తెలిపారు.మేళా నిర్వహణకు కృషి చేసిన మెప్మా టీఎంసీ శివ,సీవో జ్యోతి లను,మహిళ సంఘ అధ్యక్షులను,రిసోర్స్ పర్సన్ లను కమిషనర్ అభినందించారు.అలాగే పలువురు వ్యాపారులు మేళాను సందర్శించి మార్కెటింగ్ మెలుకువలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,మహిళా సంఘం సభ్యులు,రిసోర్స్ పర్సన్లు, మెప్మా సిబ్బంది,వార్డు అదికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త

## జనసంచార ప్రదేశాల్లో పారిశుధ్యం పనులు

### ◆మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:




పట్టణంలో జన సంచార ప్రదేశాల్లో పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామని,అందులో భాగంగా ప్రభుత్వ,ప్రైవేటు ఆసుపత్రుల ప్రదేశాల్లో శనివారం పారిశుధ్య పనులు నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.ఒక మార్పు అభివృద్ధికి మలుపు100 రోజుల ప్రణాళికలో భాగంగా జనసంచార ప్రదేశాలైన ప్రభుత్వ హాస్పిటల్,ప్రైవేట్ హాస్పిటల్స్ లో వెలువడుతున్న 100 కేజీల పైన చెత్తను సేకరించడాన్ని కమిషనర్ పరిశీలించారు.ఈసందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ.. గవర్నమెంట్ హాస్పిటల్ లో పారిశుధ్య పనులు చేపట్టడం జరిగిందని,అక్కడ వెలువడిన చెత్తను ట్రాక్టర్ల ద్వారా లిఫ్ట్ చేయించి,బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరుగుతుందని తెలిపారు.హాస్పిటల్స్ లోపల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అలాగే పట్టణంలోని జన్నసచార ప్రదేశాలైన పాత బస్టాండ్,బస్ డిపో ఏరియా, కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేసి ప్రతిరోజు చెత్త లిఫ్ట్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,ఎండి నిజాం,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యను పరిష్కరిస్తా పూసాల కులాస్తులకు జువ్వాడి హామీ

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :

ప్రతి సమస్యను పరిష్కరిస్తానని పట్టణ పూసల కులస్తుల 11వ వార్డులో గల సమస్యలను పరిశీలించి పూసల కులస్తుల స్మశాన వాటిక స్థలాన్ని మరియు రాకపోకలకు గల ఇబ్బందులను స్వయంగా శనివారం పరిశీలించిన కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు మున్సిపల్ కమిషనర్ మరియు డిఈ లకు ఆదేశించి తగు చర్యలు తీసుకొని స్మశాన వాటికకు రోడ్డు నిర్మాణం తక్షణమే చేయాలని ఆదేశించినారు. సమస్యలను పరిశీలించి తక్షణమే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినందుకు పూసాల కులాస్తులు నర్సింగ్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో 11 వార్డు ఇంచార్జ్ కొమిరెడ్డి లింగారెడ్డి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, 70 మంది పూసల సంఘం సభ్యులు మరియు అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు



పాల్గొన్నారు , నియోజకవర్గ ఇన్చార్జ్ తో పాటు మాజీ ఎంపీటీసీ సుంకేట ఆనంద్,మెట్పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,కుస్తాపూర్ సర్పంచ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిష్ వెంకట్ మరణం బాధాకరం

### ◊కంతి హరికుమార్

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త



తెలుగు సినీ ప్రేక్షకులను తన ప్రత్యేకమైన హాస్య శైలి తో అలరించిన ప్రముఖ నటుడు ఫిష్ వెంకట్ మృతి వార్త తమను, ఈ ప్రాంత గంగపుత్రులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఫిషరీస్ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు కంతి హరికుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం మెట్పల్లి లోని స్థానిక విలేకరులతో మాట్లాడిన ఆయన తమ గంగపుత్ర సామాజిక వర్గానికి చెందిన ఫిష్ వెంకట్ సినీ రంగంలోకి రాకముందు చేపల వృత్తిపై ఆధారపడి జీవించేవారని, దివంగత నటుడు శ్రీహరి ప్రోత్బలంతో సిని రంగంలో ప్రవేశించిన ఆయన అనంతరం సినిమాల్లో అంచలంచెలుగా ఎదిగి తనదైన కామెడీ, టైమింగ్, డైలాగ్ డెలి వరీతో ప్రేక్షకుల మనసు దోచుకున్నారని అన్నారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు శాంతిని, మనోధైర్యాన్ని ప్రసాదిం చాలని కోరుకున్నారు.

## రుద్రంగి మాజీ ఎంపీటీసీకి ప్రభుత్వ విప్ పరామర్శ

మెట్ పల్లి,ప్రభాతవార్త:



రుద్రంగి మాజీ ఎంపీటీసీ అల్లూరి సుజాత తండ్రి పాటుకురి రాజారెడ్డి మండలంలోని వెంపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.. వారి కుటుంబాన్ని వేంపేట గ్రామంలో శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం పరామర్శించారు.ప్రభుత్వ విప్ వెంట కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్‌రావు పాల్గొనగా.. వీరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో గర్ల్స్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



ఈనెల 18వ తేదీన మెట్టుపల్లి లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లో ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు గెల్చుకున్నారు. బాలుర విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో పి యశ్వంత్ కుమార్ 10 వ తరగతి మొదటి స్థానం. 60 మీటర్ల పరుగు పందెంలో డీ.మోక్షి త్ 8వ తరగతి ద్వితీయ స్థానం. బాలికల విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో ఎం మనీషా ఎనిమిదవ తరగతి ద్వితీయ స్థానం. ఎం రమ్య 9వ తరగతి తృతీయ స్థానం. లో నిలిచారు.. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను పాల్గొన్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ. రామానుజన్ వ్యాయామ ఉపాధ్యాయురాలు రాధిక. తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య జయశ్రీ ఉమారాణి రజాక్. ఇంతియాజ్ .రాజేందర్. కమలాకర్ రెడ్డి.శ్రీనివాసరెడ్డి. అశోక్. సత్యనారాయణ. కుమార్ తదితర ఉపాధ్యాయులు అభినందించారు..

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో పలువురిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. అనారోగ్యంతో బాధ పడుతున్న మాజీ సర్పంచ్ అగ్గిమల్ల సతీష్ కుమార్తె అక్షయను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా



కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా నల్లవెల్లి మొగిలి మరణించగా ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల మరణించిన దొంతరవేన నరేష్ కుటుంబాన్ని పరామర్శించారు.

## నూతన విద్యుత్ పోల్స్ ను వెంటనే వేయించాలి

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

పట్టణంలోని వివిధ వార్డులలో ఇంకా మిగిలి ఉన్న నూతన విద్యుత్ పోల్స్ ను వెంటనే వేయించాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ట్రాన్స్కో ఎస్ఈ సుదర్శనం ను కౌన్సిలర్లతో కలిసి శనివారం వినతిపత్రం సమర్పించారు. రానున్న పండగల దృష్ట్యా వెంటనే పోల్స్ వేయించి సహకరించాలని కోరారు. ఇందులో మాజీ కౌన్సిలర్లు తోట మల్లికార్జున్, బొడ్ల జగదీష్, పంబాల రాము, కూసరి అనిల్, బద్ధం జగన్, క్యాదసు నవీన్, కూతురు రాజేష్, కూతురు శేఖర్ పాల్గొన్నారు.



## రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యాయం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరణలో ప్రభుత్వం అనుసరించిన రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యాయం జరగనున్నట్లు జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం తెలిపారు. శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై మండిపడ్డారు. విశ్వవిద్యాలయంలో భర్తీ చేసిన 35 అధ్యాపకుల పోస్టుల్లో మాలలకు ఒకటి కూడా దక్కలేదన్నారు 48 డెంటల్ అసిస్టెంట్ పోస్టుల్లో అన్యాయమే జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక



వర్గాన్ని వెనకేస్తూ మాలల గొంతు కోశారని ఆరోపించారు. వర్గీకరణ విధానంలో మార్పులు చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఈడబ్ల్యూ ఎస్ కింద రెడ్డిలకు ఐదు వస్తే, మాలలకు రెండు మాత్రమే దక్కినట్లు తెలిపారు. రోస్టర్ విధానాన్ని మార్చకుంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ కు మాలలు తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు.

## 7వ వార్డు సమస్యలు ఎవరికి విన్నవించాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ఉన్న 7వ వార్డు సమస్యలు ఎవరికీ విన్నవించాలో అర్థం కావడం లేదని కాలనీ వాసులు శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వర్షానికే చిత్తడిగా మారి పలు ప్రాంతాల్లో మురికి నీరు నిలిచిపోయి కూపాలుగా మారుతుండడముతో పందులు స్వేచ్ఛగా సంచరిస్తున్న గ్రామ కార్యదర్శి పట్టించుకోవడం లేదన్నారు. మురికి నీటిలో పందులు విహరించడం వల్ల చుట్టు పక్కల ప్రాంతాలు దుర్గంధంగా మార్చుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల కారణంగా దోమలు తయారై పిల్లలు, పెద్దలు వైరల్ జ్వరాల భారిన పడే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే స్థానిక అధికారులను అనేక మార్లు అప్రమత్తం



చేసినప్పటికీ, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, పందుల ఉనికిని నియంత్రించాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని వార్డు వాసులు డిమాండ్ చేశారు.

## సిరిసిల్ల టౌన్ నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి



*సిరిసిల్ల టౌన్ప్రభాతవార్త*

రాబోవు లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు అధికారులు, సిబ్బంది సన్నద్ధంగా ఉండాలివిజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలిజిల్లా ఎస్పీ మహేష్ బి. గితేప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలని అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో శనివారం నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదటగా జిల్లాలో నేరాల నియంత్రణకు తీసుకుంటున్న భద్రత చర్యలు, పోలీస్ స్టేషన్ల వారిగా పెండింగ్లో ఉన్న కేసులు వాటి వివరాలు ప్రస్తుత స్థితిగతులు అడిగి తెలుసుకుని పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తుని చేపట్టి నేరస్తులకు శిక్షపడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని, కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై, తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై పకడ్బందీగా అమలు చేయాలనలన్నారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందును అధికారులు, సిబ్బంది సన్నద్ధంగా ఉండాలి పకడ్బందిగా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు . విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రద్దీగాల ప్రాంతాల్లో, ప్రధాన కూడళ్ళ వద్ద గస్తీ కస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు

## క్రీడలతో స్నేహభావం పెంపొందుతోంది

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*

తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటీ నరసింగ రావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం సంతోషకరమన్నారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో ఆడాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటీ నరసింగరావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జిల్లా నాయకులు బొల్లి రామ్మోహన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజాభింకర్ రాజన్న, పాక్స్ చైర్మన్



బండి దేవదాస్, మాజీ జడ్పీటీసీ కోడి ఆంతయ్య, మాజీ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వలకొండ వేణుగోపాల్ రావు, మాజీ సర్పంచ్ కొయ్యడ రమేష్, భాస్కర్, చిలివేరి నర్సయ్య, అంజయ్య, నవీన్ రెడ్డి, అమర్ రావు, బిఆర్ఎస్ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమన్ని విజయవంతం చేయాలి!

*,వీర్నపల్లి ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాం పేదల ప్రజలకు సన్న బియ్యం ప్రతి కుటుంబనికి అందించాలన్న ఉద్దేశంతో కొత్త రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమన్ని నిర్వహిస్తోంది ఈ నెల 14 వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించగా వీర్నపల్లి మండల కేంద్రంలో 2025 జూలై 21 సోమవారం రోజు మండల కేంద్రంలోని రైతు వేదికలో కొత్త రేషన్ కార్డుల పంపిణి చేయడం జరుగుతుందని మండల ఎంపిడిఓ బి బిరయ్య తెలిపారు ఇట్టి కార్యక్రమనికి సంబందించిన స్థల పరిశీలన చేయడం జరిగింది కార్యక్రమంలో కార్యదర్శి తిరుపతి, ఉస్మాన్, కారోబార్ శ్రీనివాస్, ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది దేవదాస్ ఉన్నారు

## రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమన్ని విజయవంతం చేయాలి!

*,వీర్నపల్లి ప్రభాత వార్త*

: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాం పేదల ప్రజలకు సన్న బియ్యం ప్రతి కుటుంబనికి అందించాలన్న ఉద్దేశంతో కొత్త రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమన్ని నిర్వహిస్తోంది ఈ నెల 14 వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించగా వీర్నపల్లి మండల కేంద్రంలో 2025 జూలై 21 సోమవారం రోజు మండల కేంద్రంలోని రైతు వేదికలో కొత్త రేషన్ కార్డుల పంపిణి చేయడం జరుగుతుందని మండల ఎంపిడిఓ బి బిరయ్య తెలిపారు ఇట్టి కార్యక్రమనికి సంబందించిన స్థల పరిశీలన చేయడం జరిగింది కార్యక్రమంలో కార్యదర్శి తిరుపతి, ఉస్మాన్, కారోబార్ శ్రీనివాస్, ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది దేవదాస్ ఉన్నారు

# సిరిసిల్ల వార్త



## జ్ఞాన దీప్ పాఠశాలలో ఘనంగా వన మహోత్సవ బోనాల పండుగ వేడుకలు.

*......ఎల్లారెడ్డిపేట జులై 19 ప్రభాత వార్త*



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని జ్ఞానదీప్ పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు, వన మహోత్సవ సంబరాలు జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో నృత్యాలు, పూజలతో, భక్తిశ్రద్ధలతో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం పాఠశాల కరెస్పాండంట్ మిట్టపల్లి లక్షీ ్మనారాయణ మాట్లాడుతూ మన భారతీయ సంప్రదాయంలో ప్రతి పండుగకు ఒక చరిత్ర ఉన్నదని భవిష్యత్తు తరాలకు సంప్రదాయాల ఆవశ్యకత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ మిట్టపల్లి లక్షి ్మ నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ జీమోల్ , ఏవో పద్మావతి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు ఉల్లాసంగా పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా విద్యార్థుల బోనాల ఉత్సవాలు



*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలములోని దాచారం జిల్లా పరిషత్ పాఠశాల, ప్రయివేటు పాఠశాలలు వాణినికేతన్, శ్రీవాణి ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఆషాడ మాసం సందర్భంగా పోచమ్మ తల్లికి బోనాలతో నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ఎస్ వినోద్ హాజరై మాట్లాడుతూ ఈ బోనాల పండుగ తెలంగాణ సాంస్కృతిని తెలియజేస్తుందని మరియు ఆషాడ మాసంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామ దేవతకు బోనం సమర్పించడం జరుగుతుందని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు తెలంగాణ పండుగల విశిష్టత మరియు సంస్కృతి తెలుసుకోవాలని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన ఉపాధ్యాయులు రాణి, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి, శ్రీను, ఆనంద్, శ్రీనివాస్, సురేష్ దావీద్, సంజీవ్, శ్రావణ్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి అంజలి, గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు నూతన రేషన్ కార్డుల పంపిణి

*గంభీరావుపేట,ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారము నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉన్నట్లు తహసిల్దార్ మారుతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గాయత్రి పంక్షన్ హాల్ లో కార్డుల పంపిణీ జరగనున్నట్లు వివరించారు. మండలంలోని అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, సచ్చంద సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్నీ విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# అవగాహన రాహిత్యంతో సామూహిక మార్కెట్‌ను నిర్మించారు

## రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త



గత బిఆర్ఎస్ పాలకులు అభివృద్ధి పేరుతో నిధులను వృధా చేశారని, ఏమాత్రం అవగాహన లేకుండా ధర్మపురి పట్టణంలో సామూహిక మార్కెట్ ను నిర్మించారని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు.ధర్మపురి పట్టణంలోని సామూహిక మార్కెట్ ను వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంత్రి లక్ష్మణ్ కుమార్ శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా మార్కెట్ లో కూరగాయలు విక్రయించేవారిని తమ సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ లో గద్దెలు ఎత్తుగా నిర్మించడంతో కూరగాయలు విక్రయించాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి కి వివరించారు. కొంత కాలం క్రితమే పెట్టి సమస్య తన దృష్టికి వచ్చిందని, సమస్య పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులను ఆదేశించడం జరిగిందని పేర్కొన్నారు. మార్కెట్ లో కూరగాయలు విక్రయించే రైతులకు, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా వారి సలహాలు, సూచనల మేరకు సమస్య పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యంతో తలాపున గోదావరి ఉండగా తాగునీటి సమస్యతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ధర్మపురి పట్టణంలో శాశ్వత మంచినీటి సరఫరా కోసం ప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అమృత్ పథకంలో భాగంగా స్థానిక మార్కెట్ ఆవరణతో పాటు మాతా శిశు సంక్షేమ ఆస్పత్రి ఆవరణలో నిర్మిస్తున్న మంచినీటి ట్యాంకుల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. బోల్ చెరువు తోపాటు అక్కపెల్లి రిజర్వాయర్ అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేస్తామని అన్నారు.సాగునీటి విషయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. తమ బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో నియోజకవర్గంలోని రైతులకు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రైతుల భూములను లాక్కొని ప్రైవేట్ కంపెనీలకు అప్పజెప్పారని విమర్శించారు.రైతుల సమస్యలను గుర్తించి సాగునీటి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి గోదావరి నదిలోకి అదనపు టిఎంసి నీటిని వదిలిపెట్టించడం జరిగిందని గుర్తు చేశారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ లిఫ్టుల గురించి మాట్లాడడం సమంజసం కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## గత ప్రభుత్వం ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలే

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రభాతవార్త కొనరావుపేట



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు శనివారం మండలంలోని ధర్మారం గ్రామంలో నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూనూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియని పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డు మారిందన్నారు .కొనరావుపేట మండలంలో 889 నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, 1806 మంది పేర్లను నూతనంగా నమోదు చేయటం జరిగిందని వీటి ద్వారా దాదాపు 2696 మంది పేదలకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు,27 లక్షల 83 వేల అదునపు ఇంటి సభ్యులను రేషన్ కార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు..ధనికులకు పేదలకు తేడా లేకుండా ఉచిత సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగు తుందన్నారు.గతంలో 10 సంవత్సరాల్లో గత ప్రభుత్వం ఒక్కా రేషన్ కార్డు కూడ మంజూరు చేయలేదన్నారుకెసిఆర్ రాష్ట్రాన్ని 8 లక్షల కోట్లతో అప్పుల కుప్పగా మార్చి ఆర్థికంగా విధ్వంసం చేశారని అన్నారు.. గత ప్రభుత్వం అమలు చేసిన ఒక్కా పథకాన్ని రద్దు చేయకుండా నూతన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు.ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40!! డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు.దేశంలోనీ పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్మే ప్రారంభం చేసిందని అన్నారు..గత పది సంవత్సరాలలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి పేద ప్రజలను నిలువునా కెసిఆర్ మోసం చేశాడని దుయ్యబట్టారు.. గల్ఫ్ లో ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల ఎక్స్ గ్రెసియాను రాష్ట్రంలోనే కొనరావుపేట మండలంలో అమలు చేశామని పేర్కొన్నారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేబినెట్ సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని అమలు చేసేందుకు పంచాయతీ రాజ్ చట్టం2018కి సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారునిండు మనసుతో ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దివించాలని అన్నారు.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలన్నారుఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,వైస్ చైర్మన్ తాల్లపల్లి ప్రభాకర్,డిఎం సివిల్ సప్లై రజిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, తాసిల్దార్లువరలక్ష్మి ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరక్టర్లు,లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# దేవస్థానం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

ధర్మపురి,ప్రభాతవార్త



ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అభివృద్ధిలో భాగంగా భూ సేకరణ,విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం కు సంబంధించిన స్థలాలను అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. అలాగే ఆలయం చుట్టూ ఉన్న ఇండ్ల స్థలాలను పరిశీలించి స్థల సేకరణ,విస్తరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన వెంట ఆర్డిఓ మధుసూదన్, దేవస్థానం ఈవో శ్రీనివాస్ , ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీనివాస్,స్థానిక ఇన్చార్జ్ తహసిల్దార్ సుమన్ తదితరులు ఉన్నారు.

# డీఎస్పీ మహేష్ అంత్యక్రియల్లో పాల్గొన్న సీపీ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాత వార్త:

కరీంనగర్ పిటిసి డీఎస్పీ మహేష్ అంత్యక్రియలు శనివారం కరీంనగర్‌లోని సప్తగిరి కాలనీ స్మశానవాటికలో జరిగాయి. శుక్రవారం డిఎస్పి మహేష్ గుండెపోటుతో మరణించిన సంగతి తెలిసిందే. ఈ అంత్యక్రియల్లో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పాల్గొని, డీఎస్పీ మహేష్ పార్థివ దేహంపై పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, డీఎస్పీ మహేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. డీఎస్పీ మహేష్ సేవలను కొనియాడారు. కమిషనర్‌తో పాటు అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ, అడిషనల్ డీసీపీ ఏఆర్ భీం రావుతో పాటు కమిషనరేట్‌కు చెందిన పలువురు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది డీఎస్పీ మహేష్ భౌతికకాయానికి నివాళులర్పించారు.

# శ్రీవాణి లో బోనాలు, గోరింటాకు సంబరాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త



శ్రీవాణి జూనియర్ డిగ్రీ, పిజి కళాశాలలో శనివారం బోనాలు, గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల దుస్తులు ధరించి, బోనాలను అలంకరించి తీసుకచ్చి సంప్రదాయబద్ధంగా అమ్మవారికి బోనాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు జానపద నృత్యాలు, పాటలతో అలరించారు.గోరింటాకు సంబరాల్లో భాగంగా విద్యార్థినులు ఒకరి చేతికి ఒకరు గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. వివిధ రకాల డిజైన్లతో చేతులను అలంకరించుకుని ఆనందంగా గడిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం చాలా ముఖ్యమని మున్సిపల్ బండారు కమలాకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# విశ్వభారతిలో బోనాల వేడుక

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎన్టీపీసీ విశ్వభారతి స్కూల్‌లో బోనాల వేడు కలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు చేత బోనాలు తీసుకొని ఊరేగింపు చేపట్టారు. పాఠశాలలో నెల కొల్పి అమ్మవారికి పూజలు చేసి బోనాల జాతరను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా వచ్చిన పండుగలు అన్ని కూడా ప్రకృతి పూజించడానికి మన తెలంగాణ సంప్రదాయాన్ని గౌరవించడానికి ఈ పండుగలు మనం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థినీలు సంప్రదాయ దుస్తుల్లో, విద్యార్థులు పోతురాజుల వేశంతో నృత్యాలు చేస్తూ బోనాలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కృష్ణవేణిలో ఘనంగా బోనాల వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త



గోదావరిఖనిలోని కృష్ణవేణి పాఠశాలలో బోనాల వేడుకలను శనివారం ఘనంగా న్విహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని అమ్మ వారికి బోనాలు సమర్పించారు. పాఠశాల డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి పాల్గొనొ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు పరిచయం చేయడం ఎంతో అవసరమని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారిలో భక్తి, నైతికత, పౌరాణిక జ్ఞానం పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీర్నపల్లి ఆదర్శ పాఠశాలలో గోరింటాకు పండుగ

వీర్నపల్లి ప్రభాత వార్త:

వీర్నపల్లి మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో గోరింటాకు పండుగను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.అశోక్ మాట్లాడుతూ, “ఆషాఢ మాసంలో వచ్చే సీజనల్ వ్యాధులను తట్టుకోడానికీ, శారీరక తత్వాన్ని అభివృద్ధి చేసుకోవడానికి గోరింటాకు ఉపయోగపడుతుందాని ఇది శాస్త్రీయ ఆధారితమైన సంప్రదాయ పద్ధతి“ అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు అనూష, పావని, స్వాతి,నాగరాణి,అలేఖ్య తదితరులు పాల్గొన్నారు. అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు ఈ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

# సంకల్పం,ఆత్మవిశ్వాసంతో మహిళలు ముందుకు సాగాలి

- ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి
- ఆర్థిక సాధికారత సాధించాలి
- కరీంనగర్ జిల్లా మహిళా శక్తికి నిదర్శనం కావాలి
- కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:





ప్రభుత్వం మహిళల కోసం ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సంకల్పం, ఆత్మవిశ్వాసంతో ముందుకెళుతూ ఆర్థిక సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం కరీంనగర్ నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో కళాభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆ దిశగా మహిళలకు ఉపాధి మార్గం చూపడంలో జిల్లా ముందు వరుసలో నిలుస్తోందని తెలిపారు. గతంలో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో 42 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మాత్రమే ఉండగా గత యాసంగిలో 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విషయాన్ని గుర్తు చేశారు. 342 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనను గ్రూపు సభ్యులకు అప్పగించి తద్వారా వారు కోటి యాభై లక్షల రూపాయల ఆదాయం పొందేలా చేశామని వివరించారు. మహిళా శక్తి క్యాంటీన్లు విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. త్వరలో పెట్రోల్ బంక్, సోలార్ విద్యుత్ వంటి వ్యాపారాలు మహిళలకు అప్పగిస్తామని అన్నారు. ప్రభుత్వం మహిళా అభివృద్ధికి కట్టుబడి ఉందని, రేషన్ కార్డుల జారీ ప్రక్రియలో ఎక్కువమంది మహిళలే లబ్ధి పొందాలని వివరించారు. సుమారు 78 వేల కొత్త రేషన్ కార్డులు జిల్లాలో మంజూరు చేస్తున్నామని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు ఇవ్వడంలోనూ, లోన్ రికవరీ లోను జిల్లా ముందంజలో ఉందని అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఓపెన్ స్కూల్ లో చేరాలని, పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేయాలని కోరారు. మహిళల కోసం జిల్లాలో ప్రవేశపెట్టిన శుక్రవారం సభకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని, ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు సంబంధించిన అన్ని మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభిస్తాయని అన్నారు. గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, తద్వారా కుటుంబం అభివృద్ధి చెందాలనేది ఈ ప్రభుత్వ సంకల్పంగా చెప్పారు. అందుచేతనే మహాలక్ష్మి ్ర, గృహ జ్యోతి, ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీ అద్దె బస్సులు, సోలార్ పవర్, ప్లాంట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వంటి ఎన్నో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం తీసుకువచ్చిందని అన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ మహిళల పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు. భవిష్యత్తు అభివృద్ధికి మహిళలు కీలకంగా వ్యవహరించనున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తూ దేశం గర్వించేలా ఎదగాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఒక్క కరీంనగర్ అర్బన్ లోనే సుమారు 40 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు అందజేశామని అన్నారు. అందరూ ఒకే రకమైన యూనిట్లు కాకుండా ప్రజా అవసరాలను బట్టి రకరకాల వ్యాపారాలను ప్రారంభించి తద్వారా అభివృద్ధి సాధించాలని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ నుండి శానిటేషన్ వర్కర్లకు కావలసిన యూనిఫామ్ కుట్టిచ్చే బాధ్యతలు కూడా స్వయం సహాయ సంఘాలకు ఇస్తున్నామని అన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలు, లోన్ బీమా, ఆర్టీసీ అద్దె బస్సుల నుండి వచ్చిన ఆదాయం, యూనిఫామ్ కుట్టు చార్జీలు సంబంధించిన చెక్కులను అందజేశారు. బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని అత్యుత్తమ లాభాలు గడిచిన 12 మంది సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ వేణుమాధవ్, డిఆర్డిఒ శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## పారమిత వరల్డ్ స్కూల్లో బోనాల సంబరాలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



అలుగునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్లో ఘనంగా బోనాల సంబరాలు అత్యంత భక్తిశ్రద్ధలతో శనివారం నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. శ్రీకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులంతా వివిధ రకాల నృత్యాలతో, పాటలతో, ఉపన్యాసాలతో బోనాల పండుగ విశిష్టతను కళ్ళకు కట్టినట్టుగా చూపారు. పాఠశాల విద్యార్థులంతా బోనం ఎత్తి పట్టుకుని డప్పు చప్పుల్లతో పాఠశాల ప్రాంగణం అంతా తిరుగుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని తెలుసుకున్నారు. విద్యార్థుల పోతురాజు విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాదరావు విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేకంగా బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, వినోద్ రావు, వి, యూ, ఎం ప్రసాద్, అనుకర్ రావు, ప్రధానోపాధ్యాయుడు ఎం. శ్రీకర్ పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు జి నాగరాజు, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## బ్లూ బెల్స్ హై స్కూల్ లో గ్రీన్ డే వేడుకలు


కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ హనుమాన్ నగర్‌లోని బ్లూ బెల్స్ హై స్కూల్ లో శనివారం గ్రీన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం గో గ్రీన్ గ్రో గ్రీన్ అనే థీమ్ ఆధారంగా జరిపారు. ఈ వేడుకలకు పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ జంగ సునీతా మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యార్థికి రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో బంగారు పతకం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



క్రీడల వలన విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు తరగతి గదిలో ఎదురవుతున్నటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. క్రీడల వలన విద్యార్థులకు ఎన్నో రకాలుగా లాభాలు చేకూరుతాయని ముఖ్యంగా వారికి చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. క్రీడల యొక్క విశిష్టతను దృష్టిలో పెట్టుకొని పాఠశాల ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు ప్రతిరోజు క్రీడల పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తూ పోటీలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రాథమిక దశలో పాఠశాల స్థాయిలో అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను వివిధ స్థాయిలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో నిర్వహించినటువంటి కరాటే ఓపెన్ చాంపియన్షిప్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి అశ్వాన్ కృష్ణ యాదవ్ మూడో తరగతి రాష్ట్రస్థాయిలో ఘనవిజయాన్ని నమోదు చేశాడని హర్షం వ్యక్తం చేశారు. బంగారు పతకంతో పాటు మొదటి స్థానాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. అపూర్వ విజయం సాధించడం పట్ల విజేతకు పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో రివాయాత్-2025

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో రివాయత్ 2025 పేరిట సాంప్రదాయ మెహందీ ఉత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా కళాశాల కరస్పాండెంట్ వి రవీందర్ రెడ్డి హాజరై వేడుకలలో భాగంగా మెహందీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్రదాయాల పరిరక్షణలో అల్ఫోర్స్ ముందుంటుందన్నారు. సృజనాత్మక మద్దతుగా నిలుస్తుంది అని తెలిపారు. దాదాపు 100మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కళాశాల మహిళా అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కేంబ్రిడ్జ్ స్కూల్లో బోనాల పండుగ వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ స్కూల్లో బోనాల పండుగ వేడుకలను శనివారం స్కూల్ కరస్పాండెంట్ దుంపటి అంజలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు బోనాలు చేపట్టి పోచమ్మ దేవాలయం వెళ్లి బోనాలు సమర్పించారు. విద్యార్థులు చేపట్టిన అమ్మవారి, పోతరాజు వేషాధారణతో చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దుంపటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక బోనాల పండుగను సంప్రదాయంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కారాగారం పరిశీలించిసివిల్ జడ్జి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేష్, శనివారం జిల్లా కారాగారాన్ని సందర్శించి, ఖైదీలకు అందుతున్న సేవలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విచారణ ఖైదీలతో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డబ్బుపై వ్యామోహంతో సైబర్ నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని వివరించారు. గంజాయి సేవించిన, అమ్మిన, కలిగి ఉన్న కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. విచారణ ఖైదీలు కరీంనగర్ జిల్లా కారాగారంలో గడిపిన కాలంలో సత్ప్రవర్తనతో మెలిగి బయటకు వెళ్లిన తర్వాత క్షణికావేశానికి లోను కాకుండా ఉండాలన్నారుకార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జితో పాటు లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, జైలర్ శ్రీనివాస్, డిప్యూటీ జైలర్ రమేష్ నాయక్ పాల్గొన్నారు.

# స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో రాష్ట్రంలో 17వ స్థానం సాధించిన జమ్మికుంట

మున్సిపల్ కమీషనర్ అయాజ్‌ను, అధికారులను, సిబ్బందిని

అభినందించిన సిడిఎంఏ శ్రీదేవి..




**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో 143 మున్సిపాలిటీ పరిధిలో ఇంటివిన్సుల్లో ఒక చరిత్ర సృష్టించిన జమ్మికుంట మున్సిపాలిటీ శనివారం విడుదల చేసిన స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో రాష్ట్రంలో 17వ స్థానం, జాతీయస్థాయిలో 217వ స్థానం సాధించి మరోక చరిత్ర సృష్టించింది. శనివారం హైద్రాబాద్ కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీదేవి జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, మున్సిపల్ అధికారులను, సిబ్బందిని అభినందించినట్లు మున్సిపల్ కమీషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ 2023ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 142 మున్సిపాలిటీలకు గాను జమ్మికుంట 92వ స్థానంలో నిలిచిందని, దేశంలో ఉన్న 4416 మున్సిపాలిటీలకుగాను జమ్మికుంట మున్సిపాలిటీ 1216వ స్థానంలో నిలిచిందని, ఈ ఆర్థిక సంవత్సరం 2024లో రాష్ట్రంలో 143 మున్సిపాలిటీలకు గాను 17వ స్థానం, దేశంలో ఉన్న 4589 మున్సిపాలిటీలకు గాను జమ్మికుంట మున్సిపాలిటీ 217వ స్థానం సాధించడం హర్షనీయమని కమీషనర్ అయాజ్ అన్నారు. స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో జమ్మికుంటను ఎల్లప్పుడు ముందు ఉంచేందుకు సహకరించిన మున్సిపల్ పరిధిలోని 30వార్డుల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, పాలకవర్గ సభ్యులకు, మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి కమీషనర్ మహ్మద్ అయాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిడిఎంఏ శ్రీదేవి ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ మరింత పురోగతిలో ముందుకు తీసుకువెళ్లేల చర్యలు తీసుకోవాలని, వారు కమీషనర్‌ను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పలువురు పాల్గొన్నారు.




# పలు పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**జమ్మికుంట టౌన్/రూరల్, ప్రభాత వార్త:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగ జరుపుకుంటారని, ఈ పండుగకు చాలా విశిష్టత ఉందని న్యూ మిలీనియం విద్యాసంస్థల చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం పాఠశాలలో ఆషాఢ మాసం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించిన బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యాసంస్థల చైర్మన్ తిరుపతి రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ నవదుర్గ చిత్రపటానికి పూలమాల వేసి ఉత్సవాలను ప్రారంభించారు. ప్రత్యేక మట్టి కుండలో వండిన బోనాన్ని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విశ్వనాథ రెడ్డి, ఇంచార్జీ తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**-- కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో....**

జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బోనాల పండుగ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నెత్తిన బోనాలు పెట్టుకుని నైవేద్యాలు సమర్పించారు. మండల విద్యాధికారి హేమలత ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు చేసిన బోనాన్ని నెత్తిన పెట్టుకొని ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి సంబరాలలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దబ్బెట రవీందర్, బలరాం, విద్యా కమిటీ చైర్మన్ గుండ్ల రాజు, వాలంటీర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



**-- కొత్తపల్లి హైస్కూల్ లో....**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థిని, విద్యార్థులు ముందస్తు బోనాల జాతర ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయుల సహకారముతో బోనాలను వండి పక్కనే ఉన్న అమ్మవారి ఆలయంలో బోనాల నివేదనము చేశారు. అనంతరం పాఠశాల ఆవరణములో జరిగిన సంబరాలలో విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే పాటలతో కోలాటం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, రమేష్, సంతోష్ కుమార్, అవినాష్, స్రవంతి, రేణుక, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతి, యువకులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి..

బిఆర్ఎస్వి నేత నరేష్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల కేంద్రంలో ఈ నెల 21న సిటి సెంట్రల్ హాల్‌లో హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్వి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్నటువంటి నిరుద్యోగులు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పిజీ, బిటెక్ చదువుకున్న ప్రతి ఒక్కరు సోమవారం జాబ్‌మేళాలో పాల్గొనాలని, పలు కంపెనీల హెచ్ఆర్‌లు ఇంటర్వ్యూ చేసి, అదే రోజు రిక్రూట్‌మెంట్ చేసుకుంటారని, సుమారు 70కంపెనీలు 3000 ఉదోనయగాలు తీసుకురావడం జరుగుతుందని హుజురాబాద్‌లో ఉన్నటువంటి యువతి, యువకులు నిరుద్యోగులకు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సువర్ణావకాశం ఏర్పాటు చేసారని, ఈ అవకాశాన్ని ప్రతి నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని నరేష్ కోరారు. నిరుద్యోగుల పక్షాన, బిఆర్ఎస్వి పక్షాన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.

# ప్రజా పోరాటాలకు సన్నద్ధమై స్వచ్ఛ రాజకీయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


-- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి




**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం పార్టీ జమ్మికుంట, ఇల్లంతకుంట, హుజురాబాద్ ముఖ్య కార్యకర్తల సమావేశం జమ్మికుంట పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ... దేశంలోని బిజెపి నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతు, కార్మిక, వ్యవసాయ కూలీలు పేద, మధ్య తరగతి ప్రజలపై పన్నుల భారం మోపుతూ పరోక్ష దోపిడిని కొనసాగిస్తుందని, కొద్ది మంది పెట్టుబడిదారుల కోసం వారి ఆస్తులు పోగుపడేందుకు తన విధానాలు కొనసాగిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని, కొన్నింటిని మాత్రమే అమలు చేసిందని పేర్కొన్నారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ తాను సొంతంగా బలమున్న స్థానాలలో పోటీ చేస్తుందని తెలిపారు. అలాగే ప్రజా సమస్యలపై నిరంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, కొప్పుల శంకర్, ఇల్లందకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాములు, సైదాపూర్ మండల కార్యదర్శి గుండేటి వాసుదేవ్, మండల నాయకులు జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, శ్రీకాంత్, కన్నం సదానందం, కొత్తూరు మల్లయ్య, మల్లేష్, అశోక్, రాచపల్లి ఐలయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

-- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థిని, విద్యార్థులందరికి మోదీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాంలో భాగంగానే జమ్మికుంట విద్యార్థిని, విద్యార్థులకు సైకిళ్లను శనివారం అందించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా విద్యార్థిని, విద్యార్థులకు సైకిళ్ళను పంపిణీ చేసి మాట్లాడుతూ.... ప్రధానమంత్రి నరేంద్రమోది కానుక పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్, ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ దామెర సుధాకర్, బాయ్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ సదానందం, టీచర్స్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, కోరే రవిందర్, జడల శ్రీనివాస్, పల్లపు రవి, బుచ్చు శివ కుమార్, కొండ్లె నగేష్, యాంసాని సమ్మయ్య, స్వరూప, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మి, దొంతరవేన రమేష్ యాదవ్, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్, పొనగంటి రవి, కురిమిల్ల అశోక్, ఎనమండ్ల రామస్వామి, ఆకుల పోచయ్య, బోనగిరి ప్రణీత్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మిని లేదర్ పార్క్ చర్మ కార్మికుల సంఘం నూతన కమిటి ఎన్నిక

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** జమ్మికుంట మిని లెదర్ పార్క్ చర్మ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత కమిటిని రద్దు చేస్తూ నూతన కమిటిని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మొలుగు రాజు, జన్న కొండయ్య, అధ్యక్షులుగా రామంచ రాజారాం, ప్రధాన కార్యదర్శిగా మడిపల్లి రమేష్, ఉపాధ్యక్షులుగా మారేపల్లి పోశెట్టి, గాదపాక భూమయ్య, సముద్రాల రవి, పులి వీరస్వామి, సంయుక్త కార్యదర్శిగా ఈదునూరి సరోజన, మంద రాధ, మడిపల్లి లక్ష్మి, ప్రచార కార్యదర్శిగా ఈదునూరి కిషోర్, కోశాధికారిగా చిట్యాల మొగిలి, ముఖ్య సలహాదారులుగా రాచపల్లి మనేష్, శనిగరపు సంపత్, మారెపల్లి ఎమ్మెలా, కార్యవర్గ సభ్యులుగా మడిపల్లి రాజేంద్రప్రసాద్, సదిరపు రమేష్, ఇల్లందుల రాజేందర్, మారపల్లి శ్యామ్, రామంచ అనిల్, మారపల్లి శారద, కుమ్మరి కలుగుల్లి రామయ్య, వడ్లూరి రమేష్, మొలుగురి శ్రీనివాస్, వడ్లూరు సతీష్, మొలుగు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యంతో పయనిస్తే విజయం వెతుక్కుంటూ వచ్చి వరిస్తుంది

◆అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్

◆ట్రినిటీ ఇంజనీరింగ్ ఆటోనోమస్ కళాశాలలో గలా2కె25 ఫేర్వెల్‌డే

పెద్దపల్లి, ప్రభాతవార్త



లక్ష్యంతో పయనిస్తే విజయం వెతుక్కుంటూ వచ్చి వరిస్తుందని ట్రినిటీ ఇంజనీరింగ్ ఆటోనోమోస్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ అన్నారు. పెద్దపల్లిలోని ట్రినిటీ ఇంజనీరింగ్ ఆటోనోమస్ కళాశాలలో ఎంబిఎ విద్యార్థుల గలా2కె25 ఫేర్వెల్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మేనేజ్మెంట్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అకాడమిక్ డెరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ గణేష్ మణి పాల్గొని మాట్లాడారు. ఎంబిఎ విద్యార్థులకు ప్రస్తుత పోటీ యుగంలో ఉజ్వల అవకాశాలు ఉన్నాయని, కష్టపడి చదివి ప్రతిరోజు తమ నైపుణ్యాలను పెంచుకున్నట్లయితే ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఎఓ సురేష్, హెచ్ఓడి డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ అంబికా, రమేష్, శ్రీలత, సాయి శ్రావణి, చొప్పరి వంశీ తదితరులున్నారు.




## ఈ నెల 24న జాబ్ మేళా

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు పెద్దపల్లి జిల్లాలోని కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్‌లో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 24న గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రూం నెంబర్ 225పైన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రూమ్ నెం.225 పైన గల జిల్లా ఉపాధి కార్యాలయంకు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు 9391420932, 8985336947, 8121262441లకు సంప్రదించాలని తెలిపారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మానానికి పెద్ద ఎత్తున తరలి రావాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మానానికి పెద్ద ఎత్తున తరలి రావాలని సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, సింగరేణి ఎస్సీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గాప్రసాద్, అధ్యక్షులు బొంకూరి మోహన్ పిలుపునిచ్చారు. సింగరేణి ఎఎల్‌పి గనిపై కార్మికులను వారు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 25న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ గోదావరిఖనికి పద్మశ్రీ అవార్డు తీసుకున్నాక మొదటి వస్తున్న సందర్భంగా పెద్ద సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణిలో మాదిగల అస్తిత్వానికి, ఆత్మ గౌరవానికి ప్రతిరూపంగా నిలుస్తూ మాదిగ ఉద్యోగులకు అండగా కష్టాలలో కన్నీళ్ళలో నేనున్నానంటూ గత 30 సంవత్సరాల నుండి సింగరేణి క్షేత్రస్థాయిలో మాదిగ ఉద్యోగుల పక్షాన ఆత్మ గౌరవ యాత్ర నిర్వహించిన మందకృష్ణ మాదిగకు అపూర్వ ఆదరణతో సింగరేణి ఎస్సీ మాదిగ ఎంప్లాయిస్ అందరూ ఈ నెల 25న గోదావరిఖని మార్కండేయకాలనీలోని ఆర్‌కె గార్డెన్స్‌లో జరుగబోయే సన్మాన కార్యక్రమానికి అధిక సంఖ్య సంఖ్యలో తరలి రావాలని కోరారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

⊙ రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త



రామగుండం ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిషలు కృషి చేస్తున్నానని రామగుండం ఎమ్మెల్యే అన్నారు. రామగుండం కార్పొరేషన్ 7వ డివిజన్‌ను శనివారం ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను స్వయంగా పరిశీలించి, వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ఎండి. నజీమ్, నాయకులు, కార్యకర్తలున్నారు.

## సత్తా చాటిన గాయత్రి విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త




శాతవాహన యూనివర్శిటీ ప్రకటించిన 2, 4, 6 సెమిస్టర్ ఫలితాల్లో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఆకుల శ్రీలేఖ 9.28, వాసాల సింధుజ 9.18, భూతగడ్డ మహేశ్వరి 9.13, భీముని కీర్తన 9.02, బాతుల స్వప్న 9.01, గోనె మధుమిత 9, బొడ్డుపల్లి శాలిని 9, సాత్విక వేమూసాని 9, జమ్మికుంట సాయి మేఘన 9, కల్లేపల్లి అక్షిత 8.85, సనా 8.85, మెండే వందన 8.82 ఎస్‌జిపిఎ సాధించారు. 8.0కు పైగా ఎస్‌జిపిఎ 86 మంది విద్యార్థులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ అభినందిస్తూ ప్రతి సెమిస్టర్ లాగానే ఈ సెమిస్టర్‌లో కూడా చక్కటి ఫలితాలు సాధించాలని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఉన్నతమైన స్థానంలో ఉండాలని సూచించారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ జె.రవీందర్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## శ్రీవాణిలో బోనాలు, గోరింటాకు సంబరాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త



శ్రీవాణి జూనియర్ డిగ్రీ, పిజి కళాశాలలో శనివారం బోనాలు, గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగు రంగుల దుస్తులు ధరించి, బోనాలను అలంకరించి తీసుకచ్చి సంప్రదాయ బద్ధంగా అమ్మవారికి బోనాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు జానపద నృత్యాలు, పాటలతో అలరించారు. గోరింటాకు సంబరాల్లో భాగంగా విద్యార్థినులు ఒకరి చేతికి ఒకరు గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. వివిధ రకాల డిజైన్లతో చేతులను అలంకరించుకుని ఆనందంగా గడిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం చాలా ముఖ్యమని మున్సిపల్ బండారు కమలాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## లారీ యాజమానుల సంక్షేమ సంఘం సభ్యులతో ఎమ్మెల్యే సమావేశం



గోదావరిఖని, ప్రభాతవార్త

గోదావరిఖనిలోని రామగుండం లారీ అసోసియేషన్ కార్యాలయంలో లారీ యాజమానుల సంక్షేమ సంఘం సభ్యులతో ఎమ్మెల్యే శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లారీ యాజమానుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లారీ యాజమానుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పాండు రంగా రావు, సంబంధిత లారీ అసోసియేషన్ నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.

## విశ్వభారతిలో బోనాల వేడుక




గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎన్టీపీసీ విశ్వభారతి స్కూల్‌లో బోనాల వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు చేత బోనాలు తీసుకొని ఊరేగింపు చేపట్టారు. పాఠశాలలో నెలకొల్పి అమ్మవారికి పూజలు చేసి బోనాల జాతరను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా వచ్చిన పండుగలు అన్ని కూడా ప్రకృతి పూజించడానికి మన తెలంగాణ సంప్రదాయాన్ని గౌరవించడానికి ఈ పండుగలు మనం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థినీలు సంప్రదాయ దుస్తుల్లో, విద్యార్థులు పోతురాజుల వేశంతో నృత్యాలు చేస్తూ బోనాలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మార్కపురి సూర్య ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త



సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మార్కపురి సూర్య ఎన్నికయ్యారు. సిపిఐ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభల్లో ఆయనను జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా సూర్య ఎన్నికవ్వడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు

## నిరుపేద విద్యార్థి ఐఐటి చదవడానికి అండగా నిలిచిన ఎస్పీఎఫ్ ట్రస్ట్

గంగాధర,(ప్రభాత వార్త..



గంగాధర మండలం గట్టుభూత్కూర్ గ్రామంలోని నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన బొల్లబత్తిని పద్మ, చంద్రమౌళి కుమారుడు బొల్లబత్తిని శుభ చరణ్ మంచి ర్యాంకుతో ఐఐటి సీటు సాధించడు.ఐఐటి ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆర్థిక సహకారం అందించాలని అబ్బాయి తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్ర మహాత్మ జ్యోతిరావు పూలే విద్యాసంస్థల సంయుక్త సంచాలకులు జి వి. శ్యాం ప్రసాద్ లాల్. ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ (ఎస్పీఎఫ్ ట్రస్ట్) చైర్మన్ జీవి శ్యాంప్రసాద్ లాల్ సంప్రదించగా. వారి మిత్ర బృందం అందరూ కలిసి బొల్లబత్తిని శుభచరణ్ కు ఐఐటి ఉన్నత విద్య చదువు నిమిత్తము 1,24,414 (ఒక లక్ష ఇరవై నాలుగు వేల నాలుగు వందల పద్నాలుగు) రూపాయలను అందించారు. ఈ సందర్భంగా మంచి ర్యాంకుతో ఐఐటి సీటు సాధించిన బొల్ల బత్తిని శుభచరణ్ కు శాలువా ,బొకే తో సన్మానించి ఉన్నత విద్య మంచిగా అభ్యసించి, మంచి పేరు తెచ్చుకోవాలని జీవి.శ్యాం ప్రసాద్ మిత్రబృందం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్యాం ప్రసాద్ ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ గోనె శ్రీనివాస్, హౌసింగ్ కార్పొరేషన్ పిడి సోమ రాజేశ్వర్, జెట్టి సంపత్, చేరాల మల్లికార్జున్ దేవ్, మనోహర్, శరత్ చంద్ర, కృష్ణ గోపాల్ తదితర మిత్రబృందం పాల్గొన్నారు

## అప్రమత్తతతోనే విద్యుత్ ప్రమాదాల నివారణ

### జగిత్యాల జిల్లా విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ సుదర్శనం



**మల్యాల, ప్రభాతవార్త** విద్యుత్ ప్రమాదాల నివారణకు అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత విద్యుత్ సిబ్బందిపై ఎంతో ఉందని జగిత్యాల జిల్లా విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ సుదర్శనం అన్నారు, శనివారం మల్యాల క్రాస్ రోడ్డు వద్ద మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి ,గొల్లపల్లి మండలాల విద్యుత్ సిబ్బంది సమీక్ష సమావేశంలో మాట్లాడారు, ప్రస్తుత వర్షాకాలంలో వ్యవసాయ రంగం, గృహ వినియోగదారులకు , ఇతర విద్యుత్ లైన్లలో ఎటువంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు, ఇందుకోసం రైతులు ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు లైన్ల పై పర్యవేక్షణ జరిపి, ప్రమాద నివారణకు చేపట్టాల్సిన జాగ్రత్తలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలనీ ఆయన సూచించారు, విద్యుత్ ప్రమాదల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వీధి సిబ్బంది ఫీల్డ్ లో పనిచేసే సమయంలో సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోకుంటే 3000 రూపాయల పెనాల్టీ వేయడం జరుగుతుందని కూడా ఆయన హెచ్చరించారు,ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాల నివారణకు సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు, కార్యక్రమంలో టెక్నికల్ సేఫ్టీ డి ఈ గంగారం జగిత్యాల విద్యుత్ డి ఈ రాజిరెడ్డి ఎ లు రంగు మహేందర్, వరుణ్ కుమార్ లక్ష్మీనారాయణ 4 మండల ఏఈలు, సబ్ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు

## రోడ్డు పక్కన పొంచి ఉన్న ప్రమాదం

గంగాధర,(ప్రభాత వార్త..



మండల కేంద్రంలోని రంగారావు పల్లె గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల ప్రక్కన ఉన్న వ్యవసాయ పెద్ద బావి చెట్ల కొమ్మలతో ప్రధాన రహదారి రోడ్డుకు ఆనుకొని విస్తరించి ఉన్నది. రాత్రి సమయంలో వాహనాలు అదుపు తప్పితే నేరుగా బావిలో పడే ప్రమాదం పొంచి ఉన్నది. కావున వెంటనే అధికారులు స్పందించి రోడ్డుకు ఆనుకొని పొంచి ఉన్న ప్రమాదం నుంచి వాహనదారులను రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు

## మ్యాడంపల్లిలో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా పండగ

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం మ్యాడం పల్లి గ్రామంలో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా పండుగ నిర్వహించారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరిస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయానికి పాటుపడాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించారు, ఇందుకోసం కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరిస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు, కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరం తిరుపతి నాయకులు మేక లక్ష్మణ్, నరసింహారెడ్డి , దిండు ప్రవీణ్ ,మరాఠీ సత్తన్న, సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్ ,చంద్రయ్య, గంగారెడ్డి, బండి రవి గౌడ్, జంగిల్ హనుమంతు, కరుణాకర్, సురేష్ ,దేవయ్య, రమేష్ ,తిరుపతి పాల్గొన్నారు

## సురభి పాఠశాలలో బోనాల సంబరాలు

గంగాధర,(ప్రభాత వార్త..



మండల కేంద్రం లోని సురభి పాఠశాలలో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్ర ధారణతో. అమ్మవారికి బోనాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొలాటం, తెలంగాణ జానపద నృత్యాలు, పాటలతో కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ వేడుకలు మన సంస్కృతిని, సంప్రదాయాలను గుర్తు చేస్తూ అందరికి ఆనందాన్ని కలిగించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిప్ప వీరేశం, డైరెక్టర్ చిప్ప వీరనర్సయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండుగ

గంగాధర,(ప్రభాత వార్త..



గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజున విద్యార్థులు,ఉపాధ్యాయులు, బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుల్లు, పోతారాజులు, విన్యాసాలు, పెద్దాపులులు, ఆటలు మధ్యన గంగాధర బ్లాక్ నుండి గ్రామంలో ని పోచమ్మతల్లి గుడికి వెళ్లి, నైవేద్యం సమర్పించి, సకల జనులకు మేలు కలగాలని సకాలంలో వర్షాలు పడాలని రైతులకు పాడి పంటలను చల్లగా చూడాలని అమ్మ వారికి పూజలు చేసారు. ఈకార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పి. అనిత కుమారి, ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, ఎస్. శ్రీనివాస్, వి.కవిత, పూర్ణిమ, ప్రతిభ, రేఖ, సంపత్ రెడ్డి .లక్ష్మన్, పి డి.బాబు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల లో తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల జాతర మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ అమీరిశెట్టి రత్నాకర్ రెడ్డి ప్రిన్సిపల్ గుండేటి వెంకటరమణ లు మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగకు బోనాల పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని అన్నారు ఈ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉంటుందన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయ బద్దంగా వస్త్రాంకాలలతో బోనాలను నెత్తిన ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పలువురు నాయకులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

ఎస్సై నరేష్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** నేటి నాగరికత యుగంలో విద్యార్థులు విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ఎస్సై నరేష్ రెడ్డి అన్నారు ఈమేరకు చొప్పదండి పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో క్లాస్ లీడర్ల హౌస్ లీడర్ల పదవి స్వీకరణ మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు విద్యార్థి దశలోనే ఇలాంటి నాయకత్వ లక్షణాలను ప్రతి ఒక్క విద్యార్థి అలవర్చుకోవాలని సూచించారు ప్రిన్సిపాల్ మంగతాయారు మాట్లాడుతూ గతంలో సీనియర్గా విద్యాలయంలో విద్యాభ్యాసం కొనసాగించిన విద్యార్థులు ఎందరో నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని జీవితంలో ఉన్నతులుగా ఎదిగారని సూచించారు ఈ సందర్భంగా క్లాస్ లీడర్ల హౌస్ లీడర్లకు ఎస్ఐ బ్యాడ్జీలను ప్రధానం చేశారు

## గీర్వాణి విద్యాలయంలో ముందస్తుగా బోనాల ఉత్సవాలు

చొప్పదండి ప్రభాతవార్త..

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య, కరస్పాండెంట్ సూర్య కళ ఆధ్వర్యంలో శనివారం ముందస్తు ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు దేవి అమ్మవారు, పోతురాజు రూపాలను ధరించి అలరించారు. చిన్నారులు దేవి అమ్మవారిని గుర్తు చేసే విధంగా ఆటపాటలతో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ మాట్లాడుతూ మన తెలంగాణ లోబోనాల పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించి చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సొప్పరి ప్రతాప్, పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ అందుర్తి లత, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ ,ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఏ సి పి మహేష్ అంతక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి



**చొప్పదండి ప్రభాతవార్త,** హుజురాబాద్ ఏసిపి మాధవి భర్త ఏసీబీ మహేష్ గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందడం బాధాకరమని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లిసత్యం అన్నారు ఈ మేరకు ఆయన అంతక్రియలో ఎమ్మెల్యే పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు ఆయన మృతి పోలీస్ శాఖలో తీరని లోటు అని అన్నారు ఆధ్వర్యంలో పడవద్దని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు ఈ సందర్భంగా సంతాపం తెలిపి తీవ్ర దిగ్భందిని వ్యక్తం చేశారు

# మాటకు కట్టుబడే కొత్త రేషన్ కార్డుల పంపిణీ

## రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని శుభం గార్డెన్స్ లో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల కోసం జిరాక్స్ సెంటర్ల చుట్టూ తిరగడానికి సరిపోయింది.రేషన్ కార్డుతో పేద కుటుంబాలకు 10 లక్షల కవరేజి తో ఆరోగ్య శ్రీ లబ్ది.రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేస్తుందని, ఇందులో భాగంగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రుద్రంగి మండల కేంద్రంలోని శుభం గార్డెన్స్ లో రుద్రంగి మండలానికి చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డుగా మారిందని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డుతో పాటు గత ఉమ్మడి రాష్ట్రంలో 2 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ కార్డు అప్పటి ప్రభుత్వం అందించిందని, ప్రస్తుతం మన ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందని అన్నారు.రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా చేయడం ఉగాది నుంచి ప్రారంభించామని, దీనితో రేషన్ కార్డ్ ప్రాముఖ్యత గణనీయంగా పెరిగిందని అన్నారు. రేషన్ కార్డు పొందిన లబ్ధిదారుల్లో భవిష్యత్తులో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు.ధనిక రాష్ట్రం తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ప్రభుత్వ విప్ ధ్వజమెత్తారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హయంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు.ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత



విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40!! డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు.రుద్రంగి మండల కేంద్రంతో పాటు మండలాన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు. ఇప్పటికే మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, రుద్రంగి మండల కేంద్రంలో ఏటీసీ కళాశాల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.. కోటి 50 లక్షలతో గ్రామం మధ్యలో సిసి రోడ్డు నిర్మాణం చేసినట్లు అన్నారు.రానున్న రోజుల్లో ప్రజలందరూ ఏకతాటి పైకి వచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆశీర్వాదాలు అందజేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నటరాజ్, తాసిల్దార్ పుష్పలత, ఏ ఎం సి చైర్మన్ చేలుకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభాలత, మాజీ ఉపసర్పంచ్ బైరా గంగ మల్లయ్య, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగ నరసయ్య, తర్రె మనోహర్ , పల్లి గంగాధర్, కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రవరంలో కేంద్రమంత్రి నిధులతో బోరు, మోటారు ఏర్పాటు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో బోరు వేశారు అర్బన్ మండలంలోని రుద్రవరం మారుపాక, గుర్రం వానీ పల్లి గ్రామాలకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ నిధుల నుండి బోర్లు మంజూరు కావడం జరిగిందనీ, దీనికి సహకరించిన జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు లకు అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు బుర్ర శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో వేములవాడ అర్బన్ మండలానికి కేంద్రమంత్రి సహకారంతో అన్ని గ్రామాలకు పెద్ద ఎత్తున నేరుగా ఢిల్లీ నుండి గల్లీకి నిధులు మంజూరు కావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి నర్సింగ్ గోజు శంకర్ మండల ఉపాధ్యక్షులు ఎరుగొక్కుల రమేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గోనే భాస్కర్ ,సీనియర్ నాయకులు చల్లా నరసయ్య, అధికార ప్రతినిధి విశ్వనాథం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు . మండల కార్యదర్శి కొలనూరి సంజీవరెడ్డి మండల కోశాధికారి సోలంకి అరవింద్ నాయకులు పోచంపల్లి భాను పేరంగని మల్లేశం ముధం శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు మహేష్ గణేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## చెక్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండుగ

### పోచమ్మ,ఎల్లమ్మ తల్లులకు బోనాలు సమర్పించిన విద్యార్థులు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

ఆషాడ మాసం సందర్భంగ తెలంగాణ సాంప్రదాయ బోనాల పండుగను వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు లోకిని కిషన్ ఆధ్వర్యంలో విద్యార్థులుచెక్కపల్లి పోచమ్మ తల్లికి మరియు ఎల్లమ్మ తల్లికి బోనాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ వేషధారణతో నెత్తిన బోనాలతో విద్యార్థులు తరలివెళ్లి అమ్మవార్లకు బోనాలు సమర్పించి



ప్రజలందరూ బాగుండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధరాచారి, ఆనందం, అజయ్ కుమార్, కొట్టే రాజు, మధుకర్ రెడ్డి, నీరజా , రేపాక రవి, దూస సంతోష్, పెంట సురేష్ , చైర్మన్ రేణుకతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి డిసిపి ఆకస్మిక తనిఖీలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామ శివారులో గల శ్రీ వెంకటేశ్వర మెటల్ సప్లయర్స్ లో శనివారం సాయంత్రం సమయంలో పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా రికార్డులు,లైసెన్స్ తనిఖీ చేసి అనుమతులు లేని వారికి పేలుడు పదార్థాలు విక్రయించినట్లయితే



చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. డిసిపి వెంట పెద్దపల్లి ట్రాఫిక్ ఏసిపి,పెద్దపల్లి సిఐ, ఎలిగేడు ఎస్ఐ, జూలపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# వేములవాడ వార్త

## న్యాయం చేయాలంటూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట దంపతుల భిక్షాటన

వేములవాడ టౌన్ ప్రభాతవార్త



తమకు న్యాయం చేయాలంటూ వేములవాడ తహసిల్దార్ కార్యాలయం ఎదుట తాళ్లపల్లి అక్షయ్ మమత దంపతులు శనివారం భిక్షాటన చేసి నిరసన తెలిపారు. రేషన్ కార్డు కోసం గత మూడు నెలలుగా తాము ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని, అధికారుల నిరక్ష్యంతో విసిగిపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఓపిక నశించి విలేకరులను ఆశ్రయించామని తెలిపారు. సమస్యను విలేకరుల ద్వారా తహసిల్దార్ కు వివరించగా మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## ఘనంగా గోరింటాకు మహోత్సవం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త



విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి ,దుర్గ వాహిని ఆధ్వర్యంలో శనివారం వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్లో సామూహిక మెహందీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో పట్టణ మహిళా మణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు రుద్రోజు స్వరూప రాణి ప్రారంభించారు. గోరింటాకు మహిళా మణులు అందరూ పెట్టుకొని ఆనందం వ్యక్తం చేశారు. గోరింటాకు, హిందూ సనాతన ధర్మం ప్రాముఖ్యతను విశిష్టతను వివరించారు. సామూహిక గోరింటాకు ఉత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని మహిళలు చెబుతున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యద్యక్షులు చేపూరి అశోక్ , జిల్లా కార్యదర్శి విద్యాసాగర్,గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్, గౌరీశెట్టి శ్రీనివాస్, మామిడిశెట్టి శరత్, కటకం ప్రశాంత్ అధిక సంఖ్యలో మహిళలు, యువతులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో బోనాల పండుగ

ప్రభాతవార్త కొనరావుపేట

కొనరావుపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు విద్యార్థినీలు బోనాలతో ఆలరించారు విద్యార్థులు పోతరాజు వేషాలతో అందరినీ ఆకటుకున్నారు. డప్పు చాప్పులతో ఊరేగింపుగా బోనాలను తీశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివకుమార్ రెడ్డి కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు దిశగా ప్రతి కార్యకర్త పని చేయాలి

**తెలంగాణ ప్రజలు బిజెపి వైపు ఆకర్షితులవుతున్నారు**

**కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుకు కార్యకర్తలు సైనికులుగా పోరాడాలి**





పెద్దపల్లి, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు దిశగా ప్రతి కార్యకర్త పని చేయాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రంగంపల్లి లోని ఎంకెఆర్ బాంకెట్ హాల్‌లో శనివారం కీలకమైన కార్యశాలను నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం ముఖ్యంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకునేందుకు పటిష్టమైన ఎన్నికల వ్యూహాన్ని రూపొందించడంపై దృష్టి సారించింది. ఈ కార్యశాలకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీ నారాయణ, పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు నేతకాని వెంకటేష్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇన్‌చార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి, బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జ్ గోమాస శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి అనుకూల వాతావరణం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలో విజయం సాధించడానికి పటిష్టమైన వ్యూహాలను రూపొందించడమే ఈ కార్యశాల ప్రధాన అజెండా అని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని, ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, ఈసారి బీజేపీ పార్టీని కోరుకుంటున్నారని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకోవడానికి ప్రతి కార్యకర్త ఓటర్లను కదిలించాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను బహిర్గతం చేయాలని, కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలను ప్రజలకు ఎత్తి చూపాలని నాయకులు ఆదేశించారు. అలాగే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామాభివృద్ధి సాకారమైందని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ప్రతి గ్రామాల్లోని బలమైన, నిరుపేద యువకులను రాజకీయాల్లోకి ఆహ్వానించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఒకే దేశం, ఒకే చట్టం, అవినీతి,ఉగ్రవాదుల అంతం, కాలం చెల్లిన సాయుధ పోరాటాలు ముగించాలంటే బిజెపి అధికారంలో ఉంటేనే సాధ్య పడుతుందని నాయకులు పునరుద్ఘాటించారు. బిజెపి అంటే క్రమశిక్షణ, దేశభక్తికి ప్రాధాన్యత ఇస్తుందని, ఎటువంటి ప్రలోభాలు లేకుండా ఎన్నికలకు అభ్యర్థులను ఎంపిక చేయడం తమ బాధ్యత అని వివరించారు. ప్రజల కోసం నిజంగా పనిచేసే వారి సమస్యలను పరిష్కరించే వ్యక్తులను సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి పదవులకు నాయకులుగా ఎంపిక చేస్తామన్నారు. జిల్లాలో ఎటువంటి వర్గాలు లేవని, కేవలం ఒకే ఐక్యత భారతీయ జనతా పార్టీ సమూహం మాత్రమే ఉందన్నారు. ఈ కార్యశాల కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, చిలారపు పర్వతాలు, నారాయణరెడ్డి, కందుల సంధ్యారాణి, సీనియర్ నాయకులు ఠాకూర్ రామ్ సింగ్, జంగా చక్రధర్ రెడ్డి, పల్లె సదానందం, పర్స సమ్మయ్య, బెజ్జంకి దిలీప్, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఎల్లంపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## మంథని వార్త




## ఛలో గన్ పార్క్ విజయవంతం చేయాలి

మంథని ప్రభాతవార్త



ఛలో గన్ పార్క్ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి శనివారం పిలుపునిచ్చారు. ప్రతి ఉద్యమకారున్ని గుర్తించడానికి ఒక ప్రత్యేకమైన కమిటీ వేయాలని, ఉద్యమకారునికి 250 గజాల స్థలం ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం, ఉచిత రైల్వే, బస్సు సౌకర్యం, 100 కోట్లతో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. సమస్యల సాధనకై ఈనెల 22న చేపట్టే ఛలో గన్ పార్క్ ఉద్యమకారుల యాత్రను చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, అసెంబ్లీ కన్వీనర్ బత్తుల శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి, రామగిరి మండల అధ్యక్షులు శ్రీనివాసచారి, కమాన్పూర్ మండల అధ్యక్షులు దాసరి రామస్వామి, ఆర్.ఎం.పి డాక్టర్ శ్రీనివాస్, బొంకూరి పోచం, నాగుల కృష్ణ, నూనె రాజేశ్వరి. రాజ్యలక్ష్మి తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

## కాకతీయ పాఠశాలలో ఆషాఢ బోనాల సంబరాలు



మంథని రూరల్ ప్రభాతవార్త

తెలంగాణ బో నాల సందర్భంగా ముందస్తుగా కాకతీయ పాఠశాలలో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరము ఆషాడ మాసంలో నిర్వహించే బోనాల సందర్భంగా కాకతీయ పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బోనమెత్తారు. ఈ సందర్భంగా కాకతీయ పాఠశాల ప్రాంగణం నుండి బోనమెత్తి ఊరేగింపుగా రేణుక ఎల్లమ్మ గుడి వరకు ఊరేగింపుగా వెళ్లారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో రేణుక ఎల్లమ్మ గుడి వరకు బోనాలతో అంగరంగ వైభవంగా ఆటపాటలతో ఈ శోభయాత్ర సాగింది. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచారకులు రాష్ట్ర కార్యదర్శి రాజమోళి గౌడ్ మాట్లాడుతూ మన యొక్క తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను అందరికీ తెలియజెప్పడం మన బాధ్యత అని ఇలాంటి కార్యక్రమము మంతిని పట్టణంలో నిర్వహించడం మొట్టమొదటిసారి అని ప్రశంసిస్తూ పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డికి భగవద్గీతను అందజేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ వానలు బాగా కురవాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పంటలు బాగా పండాలని కోరుకుంటూ అమ్మవారి దీవెనలు అందరికీ కలగాలని ఆకాంక్షి ంచారు. మంథని డివిజన్లోనే ఇలాంటి కార్యక్రమము నిర్వహించడం మొట్టమొదటిసారి అని అన్నారు. అనంతరము రేణుక ఎల్లమ్మ గుడిలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థి లు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కాకతీయ పాఠశాల డైరెక్టర్లు కిరణ్ రెడ్డి, రవి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు సభ్యులు పాల్గొన్నారు.

## ఉరుసు గంధం ఉత్సవంలో మాజీ ఎమ్మెల్యే

మంథని రూరల్ ప్రభాతవార్త



మంథని పట్టణంలోని గాంధీచౌక్‌లో శనివారం జరిగిన ఉరుసు గంధం ఉత్సవాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ సయ్యద్ మహమ్మద్ బాబా తాజుద్దీన్ రహమతుల్లా అలే నాగ్ పూర్ 103వ ఉరుసు గంధం మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 16వ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ



జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లిలో శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 16వ రౌండ్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ సంబంధించి కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, ఎంపీ ఓ అనిల్ రెడ్డి,ఏపీవో సదానందం,ఎస్ ఆర్ పి.దేవేందర్,జే ఈ మల్లయ్య,డిఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు,టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకర్,వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ పర్మినెంట్ ఉద్యోగాలను భర్తీ చేయాలి

సుల్తానాబాద్ ప్రభాతవార్త



రాష్ట్రంలోని గ్రంథాలయ సంస్థలో 750 కొత్త పర్మినెంట్ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్ అహ్మద్, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ను హైద్రాబాద్ లో కలిసి వినతి పత్రం అందించారు. పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి 25 కోట్ల తో పెద్దపల్లి జిల్లాలో ఉన్న గ్రంథాలయాలు అభివృద్ధి కోసం కేటాయించాలని అన్నయ్య గౌడ్ మంత్రికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా సూర్య ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త.



సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మార్కాపురి సూర్య ఎన్నికయ్యారు. సిపిఐ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభల్లో ఆయనను జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా సూర్య ఎన్నికవ్వడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## కృష్ణవేణి లో ఆషాఢ మాస గోరింటాకు,బోనాల సంబురాలు.



.రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం కల్వచర్ల లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో అషాఢ మాస గోరింటాకు, బోనాల పండగను శనివారం ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి విద్యార్థినిలు అందరూ గోరింటాకు తో హాజరైనారు. అధిక మంది విద్యార్థిని, విద్యార్థులు అమ్మవారి వేషధారణలో , పోతురాజు వేషాలలో వచ్చి కార్యక్రమమునకు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులలో బోనాలతో హాజరైనారు. దాదాపు 200 మంది విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులచే స్థానిక తెలంగాణ చౌరస్తా నుండి మార్కెట్ రోడ్ వరకు 100 బోనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మన తెలుగు వారి ప్రతి పండుగ యొక్క సంస్కృతి, సంప్రదాయాల గురించి పిల్లలకు తెలుపుతూ ఇప్పుడు ఇక ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని, మన సంస్కృతి, సంప్రదాయాలు కాపాడే విధంగా ఈ లాంటి కార్యక్రమాలు చేయడం లో మన కృష్ణవేణి ముందుంటుందని తెలిపారు. కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బంది భద్రతా నియమాలు పాటించాలి

**ఎస్ ఈ సుదర్శనం**

గొల్లపల్లి, ప్రభాతవార్త :





విద్యుత్ సిబ్బంది తమ విధులను నిర్వర్తించేటప్పుడు, భద్రతా నియమాలను పాటించడం చాలా ముఖ్యమని వారు విద్యుత్ సంబంధిత పనులను చేస్తున్నప్పుడు తగిన రక్షణ పరికరాలను ధరించి విద్యుత్ షాక్ ప్రమాదాల నుండి తమను తాము రక్షించుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ ఈ సుదర్శనం అన్నారు. మల్యాల, గొల్లపల్లి సబ్ డివిజన్ పరిధిలోని మల్యాల, కొడిమ్యాల, గొల్లపెల్లి, పెగడపెల్లి విద్యుత్ సిబ్బందితో మల్యాల లోని శ్లోక కన్వెన్షన్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్ ప్రమాదాల నివారణ మరియు విద్యుత్ భద్రత ప్రమాణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ముఖ్య అతిథిగా ఎస్సీ సుదర్షనం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ ఈ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ పనులు నిర్వహించేటప్పుడు హెల్మెట్, గ్లౌజులు, బూట్లు మరియు ఇతర అవసరమైన భద్రతా పరికరాలను ధరించాలన్నారు. జాగ్రత్తలు తీసుకోవడంలో నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ సిబ్బంది ఫీల్డ్ లో పనిచేసేటప్పుడు సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోకపోతే మూడు వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. విద్యుత్ ప్రమాదాలు నివారణకు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు జిల్లాలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో డి.ఈ టెక్నికల్ సేఫ్టీ ఆఫీసర్ గంగారాం, జగిత్యాల డి ఈ రాజిరెడ్డి, ఏ.డీ.ఈలు వరుణ్ కుమార్, మహేందర్, ఏ.ఏ .ఓ లక్షీ ్మనారాయణ, నాలుగు మండలాల ఏ.ఈలు, సబ్ ఇంజనీర్లు, ఓ అండ్ ఏం ఆపరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పనితీరు అభినందనీయం

◆ **ఆకట్టుకున్న బోనాల పండుగ ఉత్సవం**

ఎండపల్లి, ప్రభాతవార్త





ప్రాథమిక పాఠశాల గుల్లకోట ఉపాధ్యాయుల పనితీరు అభినందనీయమనీ జగిత్యాల జిల్లా విద్యాధికారి కె రాము అన్నారు, ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం నో బ్యాగ్ డే గా జరుపుకోవాలని ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గుల్లకోటలో ఘనంగా నిర్వహించిన బోనాల పండుగ మహోత్సవం పలువురిని ఆకట్టుకుంది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి కె రాము హాజరై అనంతరం వారు మాట్లా డుతూ, ప్రాథమిక పాఠశాల గుల్లకోటలో ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఉపాధ్యాయుల ఉత్తమ పనితీరుతో పాఠశాలలో విద్యార్థుల క్రమశిక్షణ, పచ్చదనం పరిశుభ్రత తో పాటు పాఠ్య, సహ పాఠ్య అంశాలను చక్కగా నిర్వహించడం పట్ల, విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించడానికి తల్లిదండ్రులకు గ్రామస్తులకు నమ్మకం కల్పించడం వలన పాఠశాలలో ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య 185 చేరిందని ఇంత ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాల



గుల్లకోట అని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు. పాఠ్య పుస్తకాల లోని పాఠ్యాంశాలతో పాటు మన దేశ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలను ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు బోనాల పండగ వంటి కార్యక్రమాలను ఎంతో చక్కగా నిర్వహించడం పోతు రాజులు పులి వేషధారణ డప్పు చప్పుళ్ళు, తోరణాలతో పాఠశాలలో పండగ వాతావరణ నెలకొందని ఇది సంతోషకరమని గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆదర్శంగా నిలిచిందని అన్నారు, ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రాజేష్ ,మం డల విద్యాధికారి రామచంద్రం ,ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు రమాదేవి, మాలతి ,ప్రశాంత్ ,కృష్ణారెడ్డి, శిరీష, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు,

# సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన అడప ఎల్లారెడ్డి కి రూ.60,000/ లు, జుంబర్తి రమేష్ కి రూ.6,500/ లు మరియు అల్లీపూర్ గ్రామానికి చెందిన దోసరపు సాయికుమార్ కి రూ.9,000/ లు, బతికపెల్లి గ్రామానికి చెందిన పల్నాటి చంద్రయ్యః కి రూ.18,000/ లు మంజూరైన చెక్కులను శనివారం జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల మరియు జగిత్యాల పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు, ఆనంద్ రావు, పట్టణ వైస్ ప్రెసిడెంట్ వొళ్ళేం మల్లేశం, కోరుకంటి రాము, గాజుల శ్రీనివాస్, చెట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి పాఠశాలలో బోనాల పండుగ

చందుర్తి, ప్రభాత వార్త:

చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలతో పాటు, సనుగుల ప్రాథమిక పాఠశాల బోనాల పండుగ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆషాడ మాసంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ వేడుకలు నిర్వహిస్తారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు, వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో వేడుకలు నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాలను అలంకరించి గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు. విద్యార్థుల పోతరాజుల నృత్యాలు చూపరులను అలరించాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ భావితరాలకు సంస్కృతి సాంప్రదాయాలను అందించడంతోపాటు పండుగల విశిష్టతను అందించాలని ఉద్దేశంతో నిర్వహించాలని తెలిపారు. అనంతరం గ్రామదేవతలకు నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

# యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త



భరణి నక్షత్రం పర్వదిన సందర్భంగా ధర్మపురి శ్రీ లక్షీ ్మనరసింహస్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ యమ ధర్మరాజు ఆలయంలో శనివారం అర్చ కులు, అభిషేకం అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి పురుష సూక్తం, లక్షీ ్మ సూక్తం, ఆయుష్య హోమం తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హారతి, మంత్ర పుష్పం తదితర పూజా కార్యక్రమాలు



నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, కమిటీ సభ్యులు దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ఘనంగా బోనాల పండుగ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఆషాడ మాసం సందర్భంగా తెలంగాణ సంస్కృతిలో భాగమై పండుగలలో ఒకటైన బోనాల పండుగను గొల్లపల్లి మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ సుంకర రవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పాఠశాలను రంగులతో ముస్తాబు చేసి పాఠశాల ఆవరణలో ముగ్గులు వేసి విద్యార్థినిలు భక్తిశ్రద్ధలతో బోనాలను వండి ఊరేగింపుగా మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయం వద్దకు తరలివెళ్లారు. పోతరాజుల వేషాలు, పులి వేషధారణలు కోలాటలాడుతూ అద్భుతమైన విన్యాసాలు ప్రదర్శిస్తూ బోనాలతో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగను తమ పాఠశాలలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు దీని ద్వారా విద్యార్థులకు తెలంగాణ కకాళలు, సంస్కృతి ,సామాజిక సంబంధాలు, నాయకత్వ లక్షణాలు, మొదలైన అంశాల పైన ప్రత్యక్ష అనుభవం కలుగుతుందని విద్యార్థుల అభివృద్ధికి ఎంతగానో బోధపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

బీర్ పూర్ ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కమ్మునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను మాజి మంత్రి తాటిపర్తి జీవన్ రేడ్డి అదేశాల మేరకు కమ్మనూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పొందటానికి కృషి చేసిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ కు మరియు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీ సభ్యులు తోట శ్రీనివాస్, బందెల నారాయణ, చిత్తారి కవిత, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

◉మహిళలనుఅన్ని రంగాలలో బలోపేతం చేయడమే మహిళా శక్తి కార్యక్రమం

◉ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్

ఎండపల్లి, ప్రభాతవార్త







మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష ్యం అని, మహిళలను అన్ని రంగాల్లో బలోపేతం చేయడమే మహిళా శక్తి కార్యక్రమం ఉద్దేశం అని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష ్మణ్ కుమార్ అన్నారు,మండలం లోని రాజారాంపల్లి గ్రామంలోస్థానిక ఎస్ ఆర్ కళ్యాణ మండపం లో ప్రభుత్వం తరపున నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ రాయితీ కింద 4 వేల 683 స్వశక్తి సంఘాలకు 5 కోట్ల 70 లక్షల రూపాయల చెక్కులను,స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 40 పట్టణ మహిళా పొదుపు సంఘాలకు 32 లక్షల రూపాయల చెక్కులను,అదే విధంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో భాగంగా 10 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేసి,నియోజ వర్గానికి ధర్మపురి బుగ్గారం గొల్లపల్లి వెల్గటూర్ ధర్మారం మండలాలకు నూతనంగా మంజూరు అయిన 5ఆర్టీసీ బస్సు లను ప్రారంభించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ,రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు సాధికారత కల్పించడానికి,అన్నీ జీవనోపాధి అంశాలలో మహిళలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని,అదే విధంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం లక్ష ్యంగా వివిధ రకాల కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం,జరుగుతుందని,మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ అట్టహాసంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని, మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడం తో పాటు లోన్ బీమా,ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని,మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు,పాడి పశువుల పెంపకం,ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కి అద్దె బస్సు లు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని,ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 70 వేల రూపాయల ఇస్తున్నామని,మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు,ప్రారంభించాలని,మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని,మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని,అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ధర్మపురి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటులో మహిళలను భాగస్వామ్యం చేస్తూ వారికి పనులను కేటాయించడం జరిగిందనీ,127 ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు చేయించడం జరిగిందని,వారు తెలిపారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, డిఆర్డిఓ రఘువరన్, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి

ఎస్పీ మహేష్ బి. గితే

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త





ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలని అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో శనివారం నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.మొదటగా జిల్లాలో నేరాల నియంత్రణకు తీసుకుంటున్న భద్రత చర్యలు,పోలీస్ స్టేషన్ల వారిగా పెండింగ్లో ఉన్న కేసులు వాటి వివరాలు ప్రస్తుత స్థితిగతులు అడిగి తెలుసుకుని పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తుని చేపట్టి నేరస్తులకు శిక్షపడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని,కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై,తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై పకడ్బందీగా అమలు చేయాలనలన్నారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందును అధికారులు,సిబ్బంది సన్నద్ధంగా ఉండాలి పకడ్బందిగా పని చేయాలని,గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు . విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రద్దీగాల ప్రాంతాల్లో, ప్రధాన కూడళ్ళ వద్ద గస్తీ కస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి బ్లాక్ స్పాట్స్ వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,సి.ఐ లు మొగిలి, శ్రీనివాస్,వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,మధుకర్, నాగేశ్వరరావు, నటేష్,ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు

# అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు

◆ దేశంలో సన్న బియ్యం ఇచ్చే రాష్ట్రం తెలంగాణే

◆పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు అందించడం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం పాలితం, కాసులపల్లి, గోపయ్యపల్లి గ్రామాల్లో శనివారం రోజున సీసీ రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో రేషన్ ద్వారా సన్న బియ్యం ఇచ్చే రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. గత పాలకులు పదేళ్లలో డబుల్ బెడ్ రూం ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చిన పాపను పోలేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వడమే కాకుండా ఇందిరమ్మ ఇండ్లు కూడా నిర్మిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వద్ద కటింగ్ పేరుతో రైతులను నట్టెట్ట ముంచారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోలులో కటింగ్ లేకుండా తీసుకుంటుందని, రైతులు వెను వెంటనే ధాన్యం డబ్బులు జమా చేస్తున్నామని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేశారని అన్నారు. అలాగే తొమ్మిది రోజుల్లోనే రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష ్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. గత పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూశారని, కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

త్వరలో చందుర్తి..మోత్కురావుపేట రోడ్డు పనులు ప్రారంభం

చందుర్తి, జులై 19: ప్రభాతవార్త

ప్రజా సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం చందుర్తి మండల కేంద్రంలోని పెరుక కళ్యాణ మండపంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డు గా మారిందన్నారు.చందుర్తి మండలంలో 254 నూతన రేషన్ కార్డులు,1995 మంది పేర్లను నమోదు చేయటం జరిగిందని పేర్కొన్నారు.వీటి ద్వారా దాదాపు 2249 మంది పేదలకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు.పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పది సంవత్సరాల కాలంలో పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపను బీ ఆర్ఎస్ పార్టీ పోలేదన్నారు,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలను రూపొందిస్తుందని తెలిపారు.త్వరలోనే చందుర్తి మోత్కురావు పేట రోడ్డు పనులు ప్రారంభం అవుతాయన్నారు,మేడిపల్లి చందుర్తి మండలాల ప్రజల చిరకాల కోరిక చందుర్తి మోత్కురావు పేట రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయి పేర్కొన్నారు. గెలిచిన 11 నెలలోపే అటవీ అనుమతులు తీసుకురావడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభం చేయడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,మాజీ జెడ్పిటిసి నాగం కుమార్,సీనియర్ నాయకులు గోట్టే ప్రభాకర్,పులి సత్యం తాహ సిల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ లు శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టిబిజికెఎస్ నేతల బదిలీలను ఉపసంహరించుకోవాలి

రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరకంటి చందర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త



సింగరేణి యాజమాన్యం టిబిజికెఎస్ నేతలు మాదాసు రామ్మూర్తి, బాలసాని కొమురయ్యల బదిలీలను ఉపసంహరించుకోవాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరకంటి చందర్ డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 2 జిఎంకు మాజీ ఎమ్మెల్యే చందర్ శనివారం వినతి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ ప్రేరేపితమైన ఇటువంటి బదిలీల వల్ల పారిశ్రామిక అశాంతి నెలకొంటుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని కార్మిక వర్గాన్ని చైతన్యపరిచి తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమాన్ని అగ్రభాగాన ఉంచిన టిబిజికెఎస్ నాయకుల అనవసరపు బదిలీలను సింగరేణి యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోకపోతే సింగరేణి వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ టిబిజికెఎస్‌ను కలుపుకొని కలిసి వచ్చే సంఘాలను కూడా కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా 8 నెలల సర్వీసు, 13 నెలల సర్వీస్ ఉన్న ఇద్దరి కార్మికుల్ని బదిలీ చేయడం అంటేనే ఇది రాజకీయ ఒత్తిడితో చేసిందని తెలుస్తుందని అన్నారు. ఇటువంటి ఒత్తిళ్లకు సింగరేణి యాజమాన్యం లొంగి కార్మిక వర్గాన్ని అశాంతికి గురిచేసే చర్యలకు పాల్పడడం సరైన విధానం కాదని అన్నారు. సింగరేణి అధికారులు రాజకీయ కబంధహస్తాల్లో ఇరికి నలిగిపోతున్నారని, ఇటువంటి చర్యల ద్వారా కార్మిక వర్గం మద్దతు కూడా కోల్పోయే పరిస్థితిలో ఉంటాయని అన్నారు. అధికారులు ఇప్పటికైనా అనవసరపు బదిలీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ 2 ఉపాధ్యక్షులు ఆయిలి శ్రీనివాస్, కేంద్ర ఉపాధ్యక్షులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, బేతి చంద్రయ్య, మామిడి తిరుపతి, ముసుకుల అనిల్ రెడ్డి, మల్లేశ్వరరావు, హరి ప్రసాద్, దాసరి శ్రీనివాస్, శ్రీనివాస్, కమలాకర్ రవి, శ్రీనివాస్, గెల్ల సదయ్య, రాజేశం, మధుకర్, మహేందర్, నరేందర్, కుమార్ నాయక్, మొగిలి, రాకేష్, మల్లారెడ్డి తదితరులున్నారు.

## వికలాంగులు, ఆసరా పెన్షన్‌దారుల మహాసభను జయప్రదం చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు వికలాంగులు, ఆసరా పెన్షన్‌దారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఈ నెల 25న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరగబోయే మహాసభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా ఇన్‌ఛార్జి ఏపూరి వెంకటేశ్వర రావు మాదిగ, జిల్లా కో ఇన్‌ఛార్జి ఏకు శంకర్ మాదిగలు పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కొత్తపల్లి గ్రామంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులను ఉద్దేశించి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంబాల నరేష్, పెరుక సాగర్, జోగు రాజయ్య, పల్లె విజయ్ కుమార్, పెరిక సదానందం, పెరిక ప్రవీణ్, పల్లె లక్ష్మయ్య, పెరిక రామస్వామి, పెరుక య్యాకుబ్, సదిరం తిరుపతి, రేణిగుంట లక్ష్మయ్య, సింగారపు మల్లయ్య, పెరుక ఓదెమ్మ, పెరుగ సుగుణ తదితరులున్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి ఎస్.సి. విద్యార్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

2025..26 విద్యా సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం విదేశీ విద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించాబడుచున్న అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకము ద్వారా షెడ్యూల్డు కులాలకు చెందిన విద్యార్థులు యు.ఎస్.ఎ యు.కె ఆస్ట్రేలియా కెనడా సింగాపూర్ జర్మనీ జపాన్ సౌత్ కొరియా న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాలలో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులల్లో చదువాలనుకుంటున్న ఎస్.సి. విద్యార్థులకు రూపాయలు 20 లక్షల స్కాలర్షిప్ అందించుట కొరకు వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జగిత్యాల జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి తెలిపారు తేదీ 2025 జూలై 19 నుండి 2025 ఆగస్టు 31 వరకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. తెలంగాణ ఈపాస్. సిజిజి.జి ఓవి. ఇన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపికైన విద్యార్థులకు రూ.20 లక్షలతో పాటు వీసా టికెట్ ఫేర్ లను మంజూరి చేస్తామని ఈ అవకాశమును వినియోగించుకోగలరని తెలిపారు దరఖాస్తు చేసుకునే విద్యార్థుల అర్హతలు జగిత్యాల జిల్లాకు చెంది ఎస్.సి. కులమునకు చెందినా వారై ఉండాలి అని సంవత్సర ఆదాయం రూ.5.00 లక్షలు మించరాదని గ్రాడ్యుయేషన్ లో 60 శాతం కంటే ఎక్కువ మార్కుల తోపాటు ఆంగ్ల భాష నైపుణ్య పరీక్ష అంతర్జాతీయ/ ఆంగ్లభాష పరీక్ష/గ్రాజ్వేట్ రికార్డ్ ఎగ్జామినేషన్/ గ్రాడ్యుయేట్ మేనేజ్మెంట్ అడ్మిషన్ టెస్ట్ లో ఉతిర్ణత కలిగి ఉండాలన్నారు పాస్ పోర్టు వీసా కలిగి ఉండి విదేశీ విశ్వ విద్యాలయం యొక్క అడ్మిషన్ లెటర్ పొంది ఉండాలని ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే ఈ పథకానికి అర్హులు అని జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కె.రాజ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు

## ఉద్యమ కళాకారులకుఅన్ని రంగాల్లో నిరాశే కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో తమ కళా ప్రదర్శన తో పాటు పాటలు పాడుతూ నాట్యాలు చేస్తూ ప్రజలను, ఉద్యోగులను ,మహిళలను విద్యార్థులను, రైతులు , ఉత్సాహపరిచిన కళాకారులకు కొందరికి ఇప్పట వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థికంగా గాని ఉద్యోగ పరంగా గాని సహాయం లభించకపోవడంతో కుటుంబం భారంగా మారిందని నిస్సహాయ స్థితిలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులను గుర్తించి ఉద్యోగం గానీ లేదా, ఆర్థిక సహాయంగానీ, లేదా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు గాని ఏదైనా ఒకటి ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం చేయాలని పలువురు కళాకారులు కోరుతున్నారుజగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బోదనపు నటరాజ్ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నో వేదికల పైన ధూంధాం కార్యక్రమాలలో పాటలు పాడి,ఆటలాడి తన వంతు పాత్ర పోషించడం జరిగింది.గత ప్రభుత్వంలో కళాకారునిగా సాంస్కృతి సారధి ఉద్యోగం రాకపోగా,ఈ ప్రభుత్వంలో అర్హత కలిగి ఉండి కూడా ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో సొంత ఇంటి కల నెరవేరక పోయింది. కావున ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో తనకు న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నాడు.

## ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటేనే తప్ప ఇసుక ఇతరులకు అవసరం లేదా?

ఇతరులకు నెలలు తరబడి వేచి చూసిన తట్టెడు ఇసుక ఇస్తలేరు.

ప్రభాతవార్త కొనరావుపేట

కొనరావుపేట మండలంలో ఇసుకకు తిప్పలవుతుంది , ఇందిరమ్మ ఇండ్లకు మినహాయిస్తే మరి ఎవరికి తట్టెడు ఇసుక ఇవ్వడానికి అధికారులు నిరాకరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు తప్ప మరి ఎవరు గోడలు కూడా కట్టుకోకూడదా, ఏమిటి ఈ ఇసుక నిర్బంధం. ఇసుకకు డీడీలు తీసి నెలలు గడుస్తున్న ప్పటికీ కోనరావుపేట మండలంలో ఇతరులకు ఇసుక దొరకడం లేదు. గోడల, బాతురూంల నిర్మాణానికి ఒక ట్రిప్ ఇసుక కావాలన్నా కూడా అధికారులు అడ్డుపడుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఒక ఇంటికి 10 ట్రాక్టర్ల చొప్పున నిర్మాణం ప్రారంభం లోనే ఇసుక చేరవేస్తున్నారు. మిగితా వారికి నెలలు గడుస్తున్న ఒక ట్రిప్ ఇవ్వడానికి నిరకరిస్తున్నారు. దీంతో మిగతా వారు ఇల్లు కట్టుకోవాలన్న గోడ పెట్టుకోవాలన్నా బాత్రూం కట్టుకోవాలన్న ఇసుక దొరకక ఇబ్బంది పడుతున్నారు. దీంతో నెలల తరబడి అధికారుల చుట్టూ తిరగడం తప్ప ఇవ్వడం లేదని . ఇంతటి నిర్బంధం ఎందుకు అలా అయితే ఇసుక అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తారా అని గృహాల నిర్మాణ దారులు అంటున్నారు ఇకనైనా ప్రభుత్వం నూతన గృహాలు నిర్మించుకునే వారికి ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించే వారికి ఇసుక అనుమతి ఇవ్వాలని కోరుతున్నారు

## వృద్ధుల ఫిర్యాదులపై విచారణలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



వయో వృద్ధులను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు ఆర్డీవో అదేశాల మేరకు శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ.రవికాంత్ విచారణలు నిర్వహించారు.గొల్లపల్లి మండలం వెంగళాపూర్ గ్రామానికి చెందిన సింగం లక్ష్మీ ్మ,అదే మండలంకు చెందిన నందిపల్లె గ్రామానికి చెందిన పుప్పాల రామవ్వ,జగిత్యాల పట్టణములోని వంజరివాడకు చెందిన తుదుగేని శారద, మంచినీళ్ల బావి వాడ కు చెందిన రాయిల్ల మల్లయ్యల తదితర ,వివిధ మండలాల గ్రామాల ఫిర్యాదు దారుల కుమారులను, కూతుర్లను,కోడళ్లను, అల్లుళ్ళను , మనుమలను,మనుమ రాళ్లను విచారించారు. విచారణలకు ముందుగా వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా నిరక్ష ్యంి చేస్తున్న వారి కుమారులకు, కోడళ్లకు,కూతుర్లకు,అల్లుళ్ళకు 2007 సంరక్షణ చట్టం,నియమావళి 2011 , సెక్షన్ 24 పై సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేశారు.ఆ తల్లిదండ్రుల పక్షాన సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వాదనలు వినిపిస్తూ వారికి వృద్ధుల సంరక్షణ చట్టం కింద న్యాయం చేయాలని కోరారు. జగిత్యాల మండలం ధర్మారం గ్రామానికి చెందిన దండిగే లక్ష్మీ ్మ అనే వృద్ధ తల్లిని,తండ్రి బాలమల్లు ను పోషించకుండా కొడుతూ,చంపుతనని బెదిరింపులకి గురిచేస్తున్న వారి పెద్ద కొడుకు పై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో సెక్షన్ 24 ప్రకారము ఎఫ్.ఐ.ఆర్.నెంబర్.340/2024 తేదీ.2972024 ద్వారా క్రిమినల్ కేసు నమోదు అయిందని,అలాగే జగిత్యాల ,కోరుట్ల,మెట్ పల్లి డివిజన్లలో కుమారులకు6 మాసాల జైలు శిక్షతో పాటు జరిమాన ఆర్డీవో లు విధించిన విషయాన్ని వివరిస్తూ హరి ఆశోక్ కుమార్ ఆ కొడుకులకు,కోడళ్లకు,కూతుర్లకు,మనుమలకు కౌన్సి లింగ్ నిర్వహించారు. విచారణకు హాజరు కాని వారిపై చట్టపర చర్యలు ఉంటాయని ఏ.ఓ.రవికాంత్ హెచ్చరించారు. .ఈ విచారణలో తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, వృద్ధుల సంరక్షణ విభాగం సహాయకురాలు పద్మజ ,తదితరులున్నారు.

## పాఠశాల విద్యాశాఖ ఫోరమ్ నూతన జిల్లాకార్యవర్గం ఎన్నిక

జిల్లా అధ్యక్షునిగా సుగుణాకర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో పాఠశాల విద్యాశాఖ ఫోరమ్ నాన్ గేజిటెడ్ ఉద్యోగుల జగిత్యాల జిల్లాకార్యవర్గం ఎన్నిక శనివారం నిర్వహించడం జరిగినది. ఎన్నికల్లో ముఖ్యఅతిథిగా టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి, కార్యదర్శి అమరేందర్ రెడ్డి మరియు జిల్లా విద్య శాఖధికారి కె.రాము హాజరైనారు. ఎన్నికల అధికారిగా పాఠశాల విద్యాశాఖ ఫోరమ్ రాష్ట్ర కోశాధికారి పవన్ బాబు, కార్యదర్శి ఫక్రుద్దీన్ అహ్మద్ లు వ్యవహరించడం జరిగినది. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఉద్యోగుల సమస్యలన్నీ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు టీఎన్జీవో సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ నూతన జిల్లా అధ్యక్షులు గా సుగుణాకర్, కార్యదర్శి గా చంద్రశేఖర్, కోశాధికారి గా మల్లేశం, ఉపాధ్యక్షులు గా వంశీకృష్ణ, విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ గా రుక్మిణి, పబ్లిసిటీ సెక్రటరీ గా సందీప్, ఆర్గనైజంగ్ సెక్రటరీ అనిఫ్ అలీ, కార్యవర్గ సభ్యులు గా సింధూజ, సుజాత, ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కోశాధికారి సాహెద్ బాబు, పి ఆర్ టి యు అధ్యక్ష కార్యదర్శులు ఆనంద రావు, అమర్నాథ్ రెడ్డి, విద్యాశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

వీర్నపల్లి ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ఎల్లారెడ్డిపేట మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజు ఎల్లారెడ్డిపేట, మండలంలో ని వివిధ పాఠశాలల్లో అలాగే వీర్నపల్లి మండలంలోని కంచర్ల మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగ ఉపాధ్యాయుల జిపిఎఫ్ ఫైనల్, పార్ట్ ఫైనల్, సరెండర్ లీవుల బిల్లులు, పెండింగ్లో ఉన్నాయన్నారు. చాలా మంది ఉపాధ్యాయులు పిల్లల పెళ్లిళ్ల కొరకు, సొంత ఇంటి నిర్మాణం కోసం జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ జల్లులు క్లైమ్ చేసుకుని ఉన్నారు. గత రెండు సంవత్సరాలు గడుస్తున్న కానీ బిల్లులు ప్రభుత్వం విడుదల చేయకపోవడం బాధాకర మన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న మూడు డి ఏ లను కూడా ప్రభుత్వం విడుదల చేయాలనీ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించడం ద్వారా ప్రైవేటు పాఠశాలలలోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో గణనీయంగా చేర్పించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య పెంచడం అభినందనీయమన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలకు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని ఒక ప్రధానోపాధ్యాయున్ని నియమించాలన్నారుఅదేవిధంగా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్టి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్,సిరిసిల్ల మండల అధ్యక్షులు పోతుగంటి రమేష్ టిఆర్టి సీనియర్ నాయకులు మూడ్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి ఆదర్శ పాఠశాలలో గోరింటాకుపండుగ

వీర్నపల్లి ప్రభాత వార్త:

వీర్నపల్లి మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో గోరింటాకు పండుగను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారుఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.అశోక్ మాట్లాడుతూ, "ఆషాఢ మాసంలో వచ్చే సీజనల్ వ్యాధులను తట్టుకోడానికి, శారీరక తత్వాన్ని అభివృద్ధి చేసుకోవడానికి గోరింటాకు ఉపయోగపడుతుందని ఇది శాస్త్రీయ ఆధారితమైన సంప్రదాయ పద్ధతి" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మహిళా



ఉపాధ్యాయులు అనూష, పావని, స్వాతి,నాగరాణి,అలేఖ్య తదితరులు పాల్గొన్నారు. అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు ఈ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

## సీఎం సహాయనిధి.. పేదలకు పెన్నిధి

బీబీనగర్, జూలై 19 ప్రభాతవార్త:

సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని రాముని గుండ్ల తండా గ్రామ పరిధిలోగల గోపగాని తండా కు చెందిన బానోత్ లక్ష్మణ్ కు సీఎం రిలీఫ్ ఫండ్ రూ.34000 చెక్కును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు. చెక్కు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం రేవంత్ రెడ్డి అందించిన నిధులు తమకు అందిన కృషిచేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ సీనియర్ నాయకుడు బానోత్ గోపి నాయక్, భాను సూర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ జూలై 19 ప్రభాతవార్త:

విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చెర్క జగన్నాథం మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పబ్బు నారాయణ,ట్రస్ట్ సభ్యులు తుర్కపల్లి సురేందర్ లు అన్నారు.శనివారం మండలంలోని గోకారం,వర్కట్పల్లి,సంగెం,నేలపట్ల గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 400 మంది విద్యార్థులకు సుమారు 3 లక్షల రూపాయల విలువైన స్కూల్ బ్యాగులు,నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కా.చెర్క జగన్నాథం 28 సంవత్సరాల క్రితం గ్రామ సర్పంచ్ గా,ఈ ప్రాంతంలో ప్రజానాయకుడిగా ప్రజలకు ఎంతో సేవ చేశాడని ఆయన అనేక మంది విద్యార్థులకు విద్య అవకాశాలను అందించడంలో చాలా కృషి చేశాడని అన్నారు.జగన్నాథం ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 3 సంవత్సరాలుగా విద్యార్థులకు అవసరమయ్యే బ్యాగులు,నోటు పుస్తకాలు,జామెట్రీ, ప్రజలకు అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భవిష్యత్లో ఈ సేవ కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నారీ రామస్వామి,కవిడే సురేష్,పబ్బు యాదగిరి,మల్లేశం,పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'ప్రజా సంబంధాలు'పై రాష్ట్రస్థాయి సదస్సు

బీబీనగర్, జూలై 19 ప్రభాతవార్త:

బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో శాంతి, సామరస్యం పెంపొందించడానికి ప్రజా సంబంధాలు అనే అంశంపై ఆదివారం రాష్ట్రస్థాయి సదస్సు జరగనుంది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ సమీపంలోని మహాదేవపురం గ్రామ పరిధిలో గల బ్రహ్మకుమారీస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్ లో జరిగే ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు బ్రహ్మకుమారీస్ మీడియా వింగ్ వైస్ చైర్ తెలిపారు. దో

## అర్హులందరికీ ఇండ్లు ఇస్తాం ఎమ్మెల్యే

అడ్డగూడూరు, జూలై 19 ప్రభాతవార్త:

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం అడ్డగూడూరు, చిన్నపాడిశాల గ్రామాలకు చెందిన 45 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రితో మాట్లాడి తుంగతుర్తి నియోజకవర్గానికి అదనంగా మరో 1500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత తనదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో రెండో విడత దళిత బంధు ఎంపికైన లబ్ధిదారులు తమకు దళిత బంధు నిధులు అందించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, ఎంపీ ఓ ప్రేమలత, పంచాయతీ కార్యదర్శి నరేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, ఇటికాల చిరంజీవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, చిత్తలూరు సోమన్న, బాలెంల సైదులు, పూజారి నర్సయ్య గౌడ్, పూల పెల్లి సోమిరెడ్డి, బొమ్మగాని లక్ష్మయ్య, గోలి రాం రెడ్డి, కేసారం శ్రీనివాస్ రెడ్డి, తీగల గోవర్ధన్ రెడ్డి, బాలెంల సురేష్, డప్పు వెంకన్న, ఇందిరమ్మ లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాయింట్ ఆఫ్ కేర్ అల్ట్రా సౌండ్ వ్యవస్థాపక దినోత్సవం

బీబీనగర్, జూలై 19 ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఏం ఆసుపత్రిలో రేడియో డయాగ్నోసిస్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు పాయింట్ ఆఫ్ కేర్ అల్ట్రా సౌండ్ ఐదవ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు రోజులు సిఎంఈ ఆచరణాత్మక శవ పరీక్ష వర్క్ షాప్ లను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో అకాడమిక్స్ డీన్ నితిన్ అశోక్ జాన్, రేడియో డయాగ్నస్టిక్ మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ అభిషేక్ అరోరా సమక్షంలో నిర్వహించిన ఈ వర్క్ షాప్ లో విద్యా సెషన్ లు, పాయింట్ ఆఫ్ కేర్ అల్ట్రా సౌండ్ ద్వారా వాయు మార్గం, ఊపిరితిత్తులు, ఉదర అమూల్యాంకనం వంటి ముఖ్యమైన నైపుణ్యాలపై దృష్టి సారించాయి. ఈ కార్యక్రమంలో రేడియాలజిస్టులు, అత్యవసర వైద్యులు, అనస్థిషియాలజిస్టులు, జనరల్ సర్జన్లు, క్రిటికల్ కేర్ నిపుణులు, 120 మందికి పైగా ఇంటర్ డిసిప్లినరీ ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు సహాయంతో రెండు రోజులపాటు నిర్వహించిన వర్క్ షాప్ లో 14 అల్ట్రా సౌండ్ యంత్రాలను సమీకరించారు.

## మోటార్ సైకిల్ చోరీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం కోళ్ల మద్ది గ్రామానికి చెందిన వేముల శ్రీధర్ కు చెందిన టిజి236155 మోటార్ సైకిల్ చోరీకి గురైంది. తన ఇంటి ముందు పార్కు చేసిన 125 సీసీ పల్సర్ మోటార్ సైకిల్ ను తెల్లవారి చూసేసరికి గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

## దేవాలయ ఆవరణలో తాగు నీటి సదుపాయం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలంలోని రహీంఖాన్ పేట ఎల్లమ్మ ఆలయం, ముస్కానిపేట లో ఉన్న పోచమ్మ ఆలయ ఆవరణలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ చొరవతో శనివారం బోర్ వేయడం జరిగిందని బీజేపీ మానకొండూరు అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి పేర్కొన్నారు.దాదాపు 4 లక్షల ఖర్చుతో తాగు నీటి సదుపాయం కల్పించామని అధ్యక్షులు అనిల్ తెలిపారు. రెండు గ్రామాల ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, అంజయ్య, రమణారెడ్డి, సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, మల్లారెడ్డి, రాము,గోపాల్,రాజు ఉన్నారు.

## పాఠశాలలో బోనాల సంబరాలు

వీర్నపల్లి ప్రభాత వార్త:



పి.ఎం. శ్రీ ఎంపీపీ ఎస్, వీర్నపల్లి పాఠశాలలో ముందస్తు బోనాల పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాలతో కళకళలాడే వాతావరణాన్ని సృష్టించారు. విద్యార్థులు ఆట పాటలతో ఆకట్టుకున్నారుఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. ఉదయలక్ష్మి మాట్లాడుతూ మన ప్రాంత పౌరాణిక సంప్రదాయాలను చిన్నతనం నుండే పరిచయం చేయడం అనేది విద్యా భాగంగా భావిస్తున్నాం," అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు. లావణ్య, రజిత, ప్రవీణ్, మౌనిక, మనోజ్, గంగాశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు

## లింగేశ్వర స్వామి ఆలయ కమిటీని రద్దు చేయాలి

భువనగిరి రూరల్ జూలై 19 ప్రభాతవార్త

:భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామ లింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీని గ్రామ పెద్దల ప్రమేయం లేకుండా దేవాదాయ శాఖ అధికారులు నూతన కమిటీని వేశారని అట్టి కమిటీని రద్దుచేయాలని శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్ గ్రామస్తులతో కలిసి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ పెద్దలకు సమాచారం లేకుండా లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీని ఏకపక్షంగా వేశారని దేవాలయం విషయంలో రాజకీయాలు చేయొద్దని కమిటీని తక్షణమే రద్దుచేసి గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు నూతన కమిటీని వేయాలని కోరారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగరాజు, గిరిబాబు మైసయ్య, వెంకటేష్,గోవర్ధన్ కిరణ్, సందీప్, రామకృష్ణ, మధు,కృష్ణ,రాములు, నరసింహ, రాజు, కొండల్, భాస్కర్, మహేష్, రమేష్, బాలయ్య,పోచయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.